## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి..



16లో.. రాష్ట్ర దేవాదయ శాఖ కమిషనర్ శ్రీధర్





# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 11, జనవరి 2025 | 16 పేజీలు


# భక్తులతో పోటెత్తిన వైష్ణవాలయాలు




ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు

ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ప్రజలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువ జామున తలంటు స్నానాలు ఆచరించి వైష్ణవాలయాలను సందర్శించారు. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఆలయాల కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ముందుగానే భక్తుల రద్దీ ఉంటుందని గుర్తించిన ఆలయాల కమిటీ సభ్యులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. శ్రీ మహావిష్ణువు ముక్కోటి దేవతలతో భూలోకం నుండి భూమి పైకి వచ్చిన నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో వైష్ణవ ఆలయాలకు తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు. ముక్కోటి ఏకాదశి ప్రాధాన్యతను ఆలయాల అర్చకులు తెలియజేశారు.

వివరాలు లోపలి పేజీల్లో

# ప్రైవేట్ కంపెనీలకు కొమ్ము కాస్తున్న వ్యవసాయ శాఖ అధికారి!



ఫర్టిలైజర్ షాపుల యజమానులను బెదిరింపులకు గురి చేస్తున్న అధికారి

చిట్యాల, ప్రభాతవార్త: చిట్యాల మండలం వ్యవసాయ శాఖ అధికారి ప్రైవేటు కంపెనీలకు కొమ్ము కాస్తూ ఫర్టిలైజర్ షాపుల యజమానులను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రైతులు ఎదుర్కొంటున్న పంటల సాగుపై సమస్యలపై అవగాహన కల్పించి, నకిలీ విత్తనాల పంపిణీ నీ అరికట్టాల్సిన వ్యవసాయ శాఖ అధికారి, ప్రైవేట్ కంపెనీ ఫర్టిలైజర్స్ డిస్టిబూటర్లను మధ్యవర్తులుగా నియమించుకుకొని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. గురువారం ఓ ప్రైవేట్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ ఇచ్చిన సమాచారం మేరకు మండల కేంద్రంలోని పావని ఫర్టిలైజర్ పెట్టిసైడ్ షాపుపై వ్యవసాయ శాఖ అధికారి తనిఖీలకు ఉపక్రమించడం విమర్శలకు తావిస్తోంది. ఓ ప్రైవేటు కంపెనీకి సంబంధించిన పురుగుమందులను ఆ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ రూ 16 వందలకు వికరించినప్పటికీ అతడిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తక్కువ ధరకు విక్రయించిన యజమానిపై ఆగ్రహించడం పట్ల జిల్లా అధికారులు గురు మంటున్నట్లు తెలుస్తోంది. ప్రైవేట్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ యూట్యూబ్ ఛానల్ విలేకరిగా చెప్పుకుంటూ మండల వ్యాప్తంగా ఫర్టిలైజర్ షాప్ యజమానులను తమ కంపెనీకి చెందిన గురువు మందులను విక్రయించాలని, లేదంటే చానల్ లో ప్రసారం చేస్తామంటూ బెదిరింపులకు గురి చేస్తున్నట్లు యజమానులు ఆరోపిస్తున్నారు. కంపెనీ డిస్ట్రిబ్యూటర్ బుచ్చి నాయక్ అడ్రస్ మాత్రం తమకు ఇప్పటివరకు ...

2 లో..

# ఇంజక్షన్ వికటించి మా కొడుకు మృతి చెందాడు



తల్లి,తండ్రి, బాబాయ్‌ల ఆరోపన

మృతదేహంతో ఆర్ఎంపి క్లినిక్ ముందు నిరసన

క్లినిక్‌ను చుట్టుముట్టిన గ్రామస్తులు

పరారీలో ఉన్న ఆర్ఎంపి వైద్యుడు, అతని భార్య

రెండు గంటలపాటు కుటుంబ సభ్యుల నిరసన



2లో..

# ఇంజక్షన్ వికటించి మా కొడుకు మృతి చెందాడు

**తాడ్వాయి, జనవరి10, ప్రభాతవార్త :** ఇంజక్షన్ వికటించి మాకొడుకు మృతిచెందాడని మతుడు ఎల్లబోయిన పవన్ కుమార్ తండ్రి ఎల్లబోయిన బిక్షపతి , బాబాయిలు రాంబాబు, వెంకటేష్లు ఆరోపించారు. మృతదేహన్ని కాటాపురంలోని ఆర్ఎంపి క్లీనిక్ లోనే రెండుగంటల పాటు ఉంచారు. మండలంలోని పంబాపురంకు చెందిన ఎల్లబోయిన పవన్ కుమార్ రెండురోజులుగా సమీపంలోని పంటచేనువద్ద కాపలాఉంటున్నాడు. చలికారణంగా పవన్ నీరసించిపోయాడు. శుక్రవారం మద్యాహ్నం వైద్యం కోసమని బైకుపై కాటాపురంలోని ఆర్ఎంపి అయిన రాజేశం క్లీనిక్కు వెళ్లారు. ఆర్ఎంపి వైద్యుడు భోజనంచేస్తుండగా భార్యనే పవన్కు ఇంజక్షన్ చేసిందని పవన్ వెంట ఉన్న గ్రామస్తుడు చెప్పాడని ఆరోపించారు. దీంతోపవన్ స్పృహకోల్పోవడంతో మావల్లకాదని వరంగల్, ములుగుకు తీసుకెల్లండని అన్నట్లు తెలిపారు. ఈవిషయం మాకు తెలపగా క్లీనిక్ వద్దకువచ్చి మాకొడుకును వాహనంలో తీసుకెలుతుండగ మార్గంమద్యలోనే మృతిచెందాడు.

**ఆర్ఎంపి క్లీనిక్ ఎదుట నిరసన**

మృతదేహన్ని ఆర్ఎంపి క్లీనిక్లో ఉంచి కుటుంభ సబ్యులు, గ్రాస్తులు నిరసన తెలిపారు. మాకొడుకు మృతుకి కారణమైన ఆర్ఎంపి వైద్యుడు అతని భార్య వచ్చేదాక భయటకు పోయేదిలేదని పట్టుపట్టారు క్లీనిక్ ముందు నిరసన తెలిపారు. కుటుంబసభ్యులు, గ్రామస్తులు రోదించసాగడంతో ఉద్రిక్తపరిస్తితులు నెలకొన్నాయి. పవన్ మృతికి ఆర్ఎంపి, అతని భార్యే కారణమని వదిలిపెట్టే ప్రసక్తేలేదన్నారు.

**పరారీలో ఆర్ఎంపి వైద్యుడు,భార్య !!**

గిరిజనయువకుడు మృతిచెందడంతో ఆర్ ఎం పి వైద్యుడు అతనిబార్య ఇదెట్రఅదునుగా బావించి వాళ్లవాహనంలో పరారీలో ఉన్నట్లుతెలసింది. ఇంటిడొర్లు బందుచేసి పరారైనట్లు తెలుస్తుంది. ఇక్కడఉంటె పరిస్థితులు బాగాలేవని గ్రహించి ఉడాయంచినట్లు తెలుస్తుంది. ఈవిషయం తెలవడంతో కాటాపురం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు క్లినిక్ వద్దకు చేరుకున్నారు. సముదాయించిఒప్పించినఎస్సై!! విషయం తెలుసుకుని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కాటాపురం రాత్రి6,50 గంటలకు చేరుకున్నారు. మృతుని కుటుంబసబ్యులు, బాబాయ్ లు గ్రామస్తులు, పెద్దమనుషులను క్లీనిక్ సమీపంలోకి తీసుకెల్లి సముదాయించారు. మీకున్యాయం చేసెబాద్యత మేము చూస్తాము. మృతదేహం పోస్టుమార్టం చేస్తేనె ఆదారాలు భయటకూ తెలుస్తాయి. ఆలస్యంచేస్తె ఆదారాలు తేలవయని చెప్పగా అప్పుడు సరెని ఒప్పుకున్నారు. మృతదేహం పోస్టుమార్టంకు తరలించారు. ఎల్లబోయిన బిక్షపతికి ముగ్గురు కుమారులు పవన్ కుమార్ రెండో కుమారు అనుతెపారు.







## ప్రైవేట్ కంపెనీలకు కొమ్ము కాస్తున్న వ్యవసాయ శాఖ అధికారి!

మొదటిపేజీ తరువాయి

తెలియలేదని చెబుతున్నారు. బుచ్చి నాయక్ ను మధ్యవర్తిగా చేసుకున్న మండల వ్యవసాయ శాఖ అధికారి అతని వద్ద నుండి సమాచారం తెలుసుకొని, దాడులకు పాల్పడుతూ ఉంటాడని ఆరోపణలు గుప్పిస్తున్నారు. ప్రైవేటు కంపెనీలతో కుమ్మక్కైన వ్యవసాయ శాఖ అధికారి తమ కంపెనీకి చెందిన పురుగు మందులనే విక్రయించేలా ఫర్టిలైజర్ పెర్టి సైడ్స్ యజమానులకు హంకుమ్ జారీ చేస్తూ నిత్యం అక్రమాలకు పాల్పడుతున్నట్లు యజమానులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారిని వివరణ కోరగా బుచ్చి నాయక్ ఓ కంపెనీ ఎంప్లాయ్ అని తెలిపారు. పక్క తన దగ్గర ఉన్న ఆధారాలతో పావని ఫర్టిలైజర్, పర్టి సైడ్ షాపులో తనిఖీ కోసం వెళ్లగా యజమాని అందుబాటులో లేడని తెలిపారు. రొటీన్ తనిఖీలో భాగంగా షాపుకు వెళ్లినట్లు సమాచారం ఇచ్చారు.

## ఎఐకెఎంఎస్ సదస్సు జయప్రదం చేయాలి

**కొత్తగూడ జనవరి 10 ప్రభాత వార్త**

ఆదివాసీ గిరిజన నిరుపేదల సమస్యలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేస్తు ఈ నెల 17 న ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల సదస్సును జయప్రదం చేయాలని,ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ప్రజల బాగుకోరడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. రుణమాపి పూర్తి స్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయానికి ఉపయోగపడే నగదు సాయం రైతు భరోసా పథకం నేటికీ అమలు చేయకుండ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. రైతులతో పాటు కౌలు రైతులకు నగదు సహాయం అందిస్తామని నేటికీ మాట నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. ఈ నెల 17 న జరిగే సదస్సు కు ప్రజలు అధిక సంఖ్య లో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి జిల్లా సహాయ కార్యదర్శి మధార్,అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు పొమ్మన్నా, జిల్లా నాయకులు జీవన్, భాస్కర్ రెడ్డి, న్యూ డెమోక్రసి జిల్లా నాయకులు ఉపేందర్, రామచంద్రయ్య, రాంబాబు పాల్గొన్నారు

## రోడ్డు మరమ్మత్తులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.....

**.ప్రభాత వార్త ఎల్కతుర్తి**



మండల కేంద్రంలో ఉన్న వనవిహార్ ప్రాంతంలో ఉన్న రోడ్డు ఎత్తుగా ఉన్నందున ప్రయాణికులకు ఇబ్బంది కలుగుచున్న క్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించి మరమ్మత్తులు చేపించాలని ఇంజనీర్ అధికారులకు తెలియజేశారు ప్రమాదాలు జరగకుండా నివారించే మార్గాలను పరిశీలిస్తున్న క్రమంలో ఎత్తైన ప్రదేశాన్ని తొలగిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి తో పాటు సుకినే సంతాజి యూత్ కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీకాంత్ రవీందర్ గౌడ్ సూసైటీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పు మహేందర్ ఏడేళ్లి .రవీందర్ రెడ్డి మొదలగు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ లో రాణించిన కానిస్టేబుల్ ను అభినందించిన సిపి

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త**

గ్రత నెల హైదరాబాద్ లోని ఈ.సి.ఐ.ఎల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ అథ్లెటిక్స్ పోటీల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మడ్ రిజర్వ్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ సాయిరాం ఐదు కిలోమీటర్ల పరుగులో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ సందర్బంగా పతకాన్ని సాధించిన కానిస్టేబుల్ ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అభినందించారు. భవిష్యత్తు మరిన్ని పతకాలను సాధించి ఇతరులకు స్ఫూర్తి కావాలని సిపి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ అడ్మిన్ స్పర్జన్ రాజ్ పాల్గొన్నారు.

## ఐనవోలు సెర్ప్ ఏపిఎంగా పి.శ్రీనివాస్

**ఐనవోలు,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున మహిళ మండల సమైక్య కార్యాలయ(సెర్ప్)ఏపీఎంగా పి.శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. భూపాలపల్లి నుండి బదిలీపై ఐనవో లుకి వచ్చారు.బాధ్యతలు స్వీకరిం చిన ఏపిఎంకి ఎమ్మెస్ అధ్యక్షురా లు సుమలత,సీసీలు ఎల్లయ్య,ప్రశాంత్,మోహన్ బాబు,సిబ్బంది స్వరూప,అనుష,మానసలు పుష్పగు చ్ఛం అందించి శాలువాతో సత్కరిం చి స్వాగతం పలికారు.

## మల్లన్న జాతర పనుల పరిశీలన

**ఐనవోలు,ప్రభాతవార్త ఐనవోలు**

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు (జా తర) 13 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో చేపడుతున్న పనులను దేవాదాయ ధర్మదాయ శాఖ ప్రాంతీయ సంయు క్త కమిషన ర్ రామకృష్ణారావు శుక్ర వారం పరిశీలించారు.జాతరకొచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగ కుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావుని ఆదేశించారు.అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు.

## సౌత్జోన్ క్రికెట్ పోటీలకు ఆర్ట్స్కళాశాల విద్యార్థి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త :**

చెన్నైలోని యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్లో ఈనెల 16నుండి 21వ తేదీ వరకు నిర్వహించు సౌత్జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్కు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థి కె.నిఖిల్ పాల్గొంటున్నట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఖమ్మంలో ఈనెల 3నుండి 5వ తేదీవరకు కాకతీయ ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నమెంట్ 2025 క్రీడలు నిర్వహించబడినాయి. ఇందులో పాల్గొన్న నిఖిల్ జట్టు విజయానికి ఎంతగానో శ్రమించాడని ఆమె తెలిపారు. అదే స్ఫూర్తితో మరింత ఎదగాలని ప్రిన్సిపల్ జ్యోతి ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య ఏటూరి జ్యోతి మృతిపట్ల నివాళులు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షులు, బిఓఎస్ ఆచార్య ఏటూరి జ్యోతి అనారోగ్యంతో స్వగృహంలో కన్నుమూశారు. ఈసందర్భంగా వారి కుటుంబసభ్యులను పరామర్శించిన వారిలో కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి, రిజిస్టర్ మల్లారెడ్డి, తెలుగు శాఖ సీనియర్ ఆచార్యులు కాత్యాయని విద్మహే, ఆర్ట్స్ కాలేజ్ తెలుగుశాఖ అధిపతి డాక్టర్ కర్రె సదాశివ్, స్పోర్ట్స్ డైరెక్టర్ ఆచార్యవై.వెంకయ్య, ఆచార్య మల్లికార్జున్ రెడ్డి, ఆచార్య వాసుదేవరెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఈనెల 15న కేయుకు సెలవు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త :**

కనుమ పండుగను దృష్టిలో ఉంచుకొని ఈనెల 15బుధవారం సెలవును ప్రకటిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి సర్క్యులర్ విడుదల చేశారు. దీనికి గాను మార్చి నెల 8వ తేది రెండవ శనివారం ను పనిదినంగా ప్రకటిస్తున్నట్టు అ సర్క్యులర్లో పేర్కొన్నారు. ఈనెల 15వ తేదివిశ్వవిద్యాలయ కాలేజీలు, విభాగాలు, విశ్వవిద్యాలయ కార్యాలయాలు కు వర్తిస్తుంది అని అయన అ సర్క్యులర్లో పేర్కొన్నారు.

## యూనివర్సిటీ పీజీ కళాశాలలో ముగ్గులపోటీలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త :**

సుబేదారి విశ్వవిద్యాలయ పి.జి. కాలేజీలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటిలు నిర్వహించి, విజేతలకు బహుమతుల ప్రధానం చేసినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఆర్.మేఘనరావు, డాక్టర్ బి.ఎస్.ఎల్ సౌజన్య ట, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మి పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు స్థలాలు కేటాయించాలి

**కేసముద్రం, జనవరి 10, ప్రభాతవార్త**

కేసముద్రం స్టేషన్కు చెందిన వీధి వ్యాపారులకు (స్ట్రీట్ వెండర్స్) ప్రభుత్వం శాశ్వత స్థలాలు కేటాయించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ కోరారు. కేసముద్రంలోని గాంధీ సెంటర్కు చెందిన వీధి వ్యాపారులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవనోపాధికై చిరువ్యాపారాలు నిర్వహిస్తున్న కుటుంబాల వారు వాటి ద్వారా పొందే కొద్దిపాటి ఉపాధితో జీవనం గడుపుతున్నారన్నారు. త్వరలో కేసముద్రం మున్సిపాలిటీగా అభివృద్ధి చెందనున్న క్రమంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో వీధి వ్యాపారులు తమ అడ్డాలను కోల్పోతున్నారన్నారు. దీని వల్ల వారు తమకున్న ఉపాధిని కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని ధృష్టిలో ఉంచుకొని వారి జీవనోపాధికి నష్టం కలగకుండా రైల్వే స్టేషన్కు ఎదురుగా ఉన్న పాత పోలీస్స్టేషన్ ఆవరణలో వారికి శాశ్వతంగా స్థలాల కేటాయింపు చేయాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా స్ట్రీట్ వెండర్స్ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాములు, రంగమ్మ, కైక, రఫీ,రషీద్,నాగరాజు,వెంకటేష్, అమీద్ఖాన్ పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ఏర్పాటు పట్ల హర్షం

**కేసముద్రం, జనవరి 10, ప్రభాతవార్త**

కేసముద్రం మండలానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయడం పట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్రావులు హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు వారి ఆధ్వర్యంలో శుక్రవారం కేసముద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్, ఎంపి బలరాంనాయక్ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దస్రునాయక్, బండారు వెంన్న, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్రెడ్డి, కదిరె సురేందర్, రావుల మురళి, వేముల శ్రీనివాస్రెడ్డి, వసంతరావు, ప్రవీణ్, బానోతు వవెంన్న, భూలోకరెడ్డి, అల్లం గణేష్, తాజొద్దీన్, రామచంద్రు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యవసాయ కూలి మృతి

*భీమదేవరపల్లి జనవరి 10 ప్రభాతవార్త:*



ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ విద్యుత్ శాఖతో మృతి చెందాడు. శుక్రవారం రోజున స్థానిక ఎస్సై సాయి బాబు తెలిపిన వివరాల ప్రకారం ముస్తఫా పూర్ గ్రామానికి చెందిన కనకం నాగయ్య (65) గత రెండు సంవత్సరాల గా ముస్తఫా పూర్ గ్రామానికి చెందిన బొక్కల ఇంద్రసేనారెడ్డి దగ్గర వ్యవసాయ బావి వద్ద పాలేరుగా పనిచేస్తూ ఈరోజు ఉదయం 11 గంటలకు మొక్కజొన్నకు నీరు పెడుతుండగా కరెంటు తీగకు తగిలి షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ సాయిబాబు తెలిపారు. సంఘటన స్థలానికి వెళ్లి విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

*ఐనవోలు,ప్రభాతవార్త*



అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ శుక్రవారం తె లిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నందనం,ఒంటిమామిడి పల్లి గ్రామాల్లో రేషన్ బియ్యం అక్ర మంగా తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు సిబ్బందితో పాటు వెళ్లి గూడ్స్ ట్రాలీలను పట్టు కొని పోలీస్ స్టేషన్ కు తరలించిన ట్లు తెలిపారు.నెంబర్ లేని ట్రాలీ లో 5 క్వింటాళ్లు,మరో గూడ్స్ ట్రాలీ లో 18 క్వింటాళ్ల 50కిలోల బియ్యం స్వాధీన పరుచుకొని భువనగిరి జి ల్లా తుర్కపల్లి మండలానికి చెందిన గూగులోతు నరసింహ, భూక్య జి తేందర్ తో పాటూ రెండు వాహనా లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.కార్యక్రమంలో కానిస్టేబు ల్స్ ఉన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

*భీమిదేవరపల్లి జనవరి 10 ప్రభాతవార్త:*



మల్లారం గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. శుక్రవారం రోజున ముల్కనూర్ ఎస్సై సాయి బాబు తెలిపిన వివరాల ప్రకారం వేలేరు మండలం ఇచ్చుల్లపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి స్వామి రాజ్ తన వ్యవసాయ పనులు ముగించుకుని హనుమకొండ లో చదువుతున్న తన పిల్లలను సంక్రాంతి పండుగకు తీసుకురావడానికి తన బైక్ పై మిడిదొడ్డి రమేష్ తో కలిసి వెళ్తూ మల్లారం గ్రామ శివారులో కొత్తకొండ నుండి ఎదురుగా అతివేగంగా వస్తున్న డాక్టర్ దాటుతుండాక డాక్టర్ వెనుక డబ్బా స్వామి రాజుకు తగలగా అదుపు తప్పి వెనకాల వస్తున్న కారుకు బైక్ తగలడంతో ఇద్దరు కిందపడిపోగా స్వామి రాజ్, మిడిదొడ్డి రమేష్ లకు తీవ్ర గాయాలు కాగా 108 లో హనుమకొండకు తరలిస్తూ మిడిదొడ్డి రమేష్ అపస్మారక స్థితిలో స్వామి రాజ్ చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## బామ్మర్ది పై భావ కత్తిపోట్లు

*కొత్తగూడ జనవరి 10 ప్రభాతవార్త :*



బామ్మర్ది పై భావ కత్తితో దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. సంతలో బోళ్ల వ్యాపారం చేసే బావ మరియు బామ్మర్దిలు ఒకరి స్థలంలో ఒకరు దుకాణం పెట్టుకున్నారని జరిగిన గొడవలో నర్సంపేట కి చెందిన రాము పై ముతోజీ పెటకి చెందిన భావ సదానందం కత్తితో రామును వెనుక వైపు భాగంలో రెండు చోట్ల కత్తిపోటు పొడిచాడు. దీంతో బామర్ది రాము వెంటనే మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందాడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో రాము ఫిర్యాదు మేరకు ఎస్సై కుశ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# జనవాసాలలో వున్న సెల్ టవర్ తొలగించాలని వినతి

*భూపాలపల్లి రూరల్, జనవరి 10, ప్రభాత వార్త:*

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న కారల్ మార్క్స్ కాలనీ 25 వ వార్డులో ఉన్న సెల్ టవర్ ను తొలగించాలని, అదేవిధంగా మంచినీటి సరఫరా కల్పించాలని, అంతర్గత సమస్యలు పరిష్కరించాలని, కోతులు కుక్కలు బెడద నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని తదితర డిమాండ్లతో. కూడిన వినతి పత్రాన్ని టౌన్ ప్లానింగ్ అధికారి కి కాలనివాసులు మరియు సిపిఐ నాయకులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ.. 25వ వార్డులో ఉన్న సెల్ టవర్ వల్ల ప్రజల ఆరోగ్యాలు చెడిపోతున్నాయని దాని నుండి వచ్చే రేడియేషన్ వల్ల ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దాన్ని తొలగించాలని



ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు స్పందించడం లేదన్నారు.. అంతేకాకుండా రెన్యువల్కు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు సెల్ టవర్ నుతొలగించాలని డిమాండ్ చేశారు.. అదేవిధంగా మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీరు సమయపాలన పాటించకుండా రావడం వల్ల కాలనీవాసులు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. వచ్చిన నీరు కూడా ఎక్కువ సమయం రాకపోవడం మూలాన ఎటు సరిపోవడం లేదన్నారు.. కొంత ఎక్కువ సమయం కేటాయించాలని విన్నవించారు.. కోతుల కుక్కల బెడద నుండి కాలనీవాసులను రక్షించే ప్రయత్నం చేయాలన్నారు.. అంతేకాకుండా కాలనీలో అంతర్గత సమస్యలను పరిష్కరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల జోసెఫ్, సిపిఐ 25వ వార్డు శాఖ సహాయ కార్యదర్శి యాకూబ్ పాషా, రాజేందర్, పల్లెల రజిత, పెద్దమామల సంధ్య,నాగచందన, తో పాటు 25 వ వార్డు శాఖ సభ్యులు పాల్గొన్నారు

## జిల్లా అధ్యక్షురాలి నియామక పత్రాన్ని అందుకున్న శ్రీదేవి

*చిట్యాల, జనవరి 10 ప్రభాతవార్త :*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ మహిళ జిల్లా అధ్యక్షురాలిగా మండల కేంద్రానికి చెందిన గుమ్మడి శ్రీదేవి రెండవసారి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. గుమ్మడి శ్రీదేవి ప్రస్తుతం చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా పనిచేస్తున్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గుమ్మడి శ్రీదేవి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారు. పార్టీ సభ్యత్వ నమోదులో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేశారు. ఆమె సేవలను గుర్తించిన అధిష్టానం తిరిగి మహిళ జిల్లా అధ్యక్షురాలుగా రెండవ పర్యాయం నియమించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన నియామకానికి కృషిచేసిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ,మండల నాయకులకు శ్రీదేవి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## సృజనాత్మకత వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు

### నైన్ పాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ

*చిట్యాల, జనవరి 10 ప్రభాతవార్త:*

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు ఎంతో దోహదపడతాయని నైన్ పాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని నైన్ పాక ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. అనంతరం విజేతలకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ , సదానందం, శ్యాంసుందర్, అనిల్ గవాస్కర్, విక్రముద్దీన్, హసీనా, రాజేష్, రాజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూళ్లలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఎంఈఓ రఘుపతి విజేతలకు బహుమతులు అందించారు, కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుమలత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## గణపేశ్వరాలయం కోటగుళ్ళకు... ముక్కోటి శోభ...

### స్వామివారికి ప్రత్యేక పూజలు వెంకటేశ్వరుని నామాలరూపంలో గణపేశ్వరుని అలంకరణ

*గణపురం జనవరి 10 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు ముక్కోటి ఏకాదశి శోభ సంతరించుకుంది. ధనుర్మాసం సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి నందీశ్వరుని పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా హైదరాబాద్ కు చెందిన వి సుధా కనకదుర్గ వరప్రసాద్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా స్వామివారిని వెంకటేశ్వర స్వామి నామాల రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి

*కాళేశ్వరం,జనవరి 10, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తెలంగాణాలోని పుణ్య క్షేత్రలలో ఒకటైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం లో అనుబంధ దేవాలయమైన రామాలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు ఉదయం ఉత్తర ద్వారం ద్వారా సీతారాములా ఉత్సవ మూర్తులని భక్తులు నవ హరతులతో విశేష పూజలు అందించారు దేవస్థానం ఈఓ ఎ మారుతీ, సూపరింటెడెంట్ బుర్రి శ్రీనివాస్, కామిడి శ్రీనివాస రెడ్డి, ఆలయ సిబ్బంది గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## పెద్దతుండ్ల ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు

*మల్హర్ రావు, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో మెరుగైన ప్రతిభ కనబరచి వైష్ణవి ప్రథమ బహుమతి గెలుచుకోగా హారిక ద్వితీయ శిరీష తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. తిరుపతి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మానస ,సవిత,సరిత, శర్మ, యాకూబ్ పాషా, ఐత మహేందర్, శివకృష్ణ,రమేష్, రవీందర్ పాల్గొన్నారు.




## శని దోషం ఉన్న భక్తుల నివారణకు శుభ సూచన

*కాళేశ్వరం, జనవరి 10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో,పవిత్రమైన ధనుర్మాసం, నేడు శనివారం శనిత్రయోదశి సందర్భంగా శనిధోషం ఉన్న వారు, శని పూజ చేయించుకొని, గ్రహదోషాలను నివారించి పునీతులు కాగలరని దూది శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం గోదావరి మెయిన్‌రోడ్ మరియు దేవస్థానం రోడ్‌లో గల శ్రీలక్ష్మి ఏటుజెడ్ పూజస్టోర్‌లో భక్తులకు అవసరమైన, శని పూజ, రాహు కేతువు, కుజదోషం, కాలసర్ప దోషం, అభిషేకం, హోమం, వివిధ అన్ని పూజలకు సంబంధించిన నాణ్యమైన పూజ సామాగ్రి, అన్ని పూజలకు అవసరమైన వస్త్రాలు, అన్ని రకాల దానధాన్యాలు కూడా పూజా భక్తులకు అనుగుణంగా సరసమైన ధరలకు శ్రీ లక్ష్మీ పూజ స్టోర్‌లో లభించనున్నట్లు తెలిపారు. పూజలు చేయించుకునే భక్తులు ఇట్టి సూచనను శ్రద్ధగా గమనించగలరని తెలిపారు.

## ఆర్టిఐ జిల్లా కమిటీ సభ్యుడిగా ముక్కర వెంకటస్వామి నియామకం

*మహాముత్తారం, జనవరి 10, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంటకు చెందిన ముక్కర వెంకటస్వామి యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ (యుఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యుడిగా నియమించినట్లు ఆర్టిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ తెలిపారు. 2020 సంవత్సరంలో సమాచార హక్కు చట్టం ఉద్యమకారుడుగా మండల కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించి ప్రభుత్వ అధికారులతో ప్రశ్నించే గొంతుకై పనిచేసిన ముక్కర వెంకటస్వామి అని సమాచార హక్కు చట్టం ఆర్జీల పెట్టి అవినీతికి తావులేకుండా పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఆయన కృషి చేశారని అన్నారు. ముక్కర వెంకటస్వామి మాట్లాడుతూ... అవినీతి అక్రమాలకు తావులేకుండా అవినీతి పాలనకు అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం ఒక ఆయుధంగా పనిచేస్తుందని, నన్ను ఎన్నిక చేసినందుకు జిల్లా అధ్యక్షునికి, జిల్లా కమిటీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి శ్రీధర్‌బాబును సన్మానించిన ఆత్మకూరి కుమార్ యాదవ్

*కాటారం, జనవరి 10, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలంగాణ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినా సందర్భంగా కాటారం మండలకేంద్రమైన ఆదర్శనగర్ కాలనీ అధ్యక్షులు ఆత్మకూరి కుమార్ యాదవ్ శుక్రవారం శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లో మంత్రి నివాసంలో శ్రీధర్ బాబుని శాలువాతో సన్మానించారు.అనంతరం కాటారంలో షటిల్ క్రీడాకారుల కోసం ఇండోర్ కోర్టు గురించి మంత్రితో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఇండోర్ కోర్టు కోసం హామీ ఇచ్చారని, సంబంధిత అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారని ఈ సందర్భంగా ఆత్మకూర్ కుమార్ యాదవ్ తెలిపారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

భూపాలపల్లి మున్సిపాలిటీ విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా 11.10.2025 రెండవ శనివారం రోజున 33/11కేవీ సబ్‌స్టేషన్ మరమత్తులు కారణంగా భూపాలపల్లి సబ్‌స్టేషన్‌లో ఉదయం 7:30 గంటల నుండి 9 గంటల వరకు మరియు జంగేడు సబ్‌స్టేషన్‌లో 9:30 గంటల నుండి 11 గంటల వరకు ఆయా సబ్‌స్టేషన్‌పై ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఏఈ విశ్వాస్‌రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*గణపురం, జనవరి 10, ప్రభాతవార్త*

రహదారి భద్రత నిబంధనలు పాటించి, ప్రమాదాలను నివారించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం చెలూర్‌లోని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎస్పీ కిరణ్ ఖరే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌టిఓ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించడంతో పాటు కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని శుక్రవారం



ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించగా, వందమంది డ్రైవర్లు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..రహదారి భద్రత కోసం అధికారులు కృషి చేయాలని,ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని కోరారు. నేటి నుంచి ఈనెల 31 వరకు రహదారి భద్రత మాసోత్సవాలు జరుగుతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు డ్రైవర్లకు దృష్టిలోపం ఉండడం కూడా ఒకటి అని, చాలామంది డ్రైవర్లకు అవగాహన లేక కంటి పరీక్షలు చేయించుకోరని, దాంతో వారికి దృష్టిలోపం ఉన్న విషయం వారికే తెలియదనీ అన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన రోడ్డు రవాణా శాఖ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో హెవీ డ్రైవర్లకు, పాఠశాల, కళాశాల డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని మహమ్మద్, చిట్యాల సిఐ మల్లేష్, ఆర్‌టీఓ ఏఓ శ్రీనివాస్, ఆప్తమాలజిస్ట్ రవికుమార్, గణపురం ఎస్ఐ అశోక్, ఏఎంవీఐలు సుందర్ లాల్, శ్రీనివాస్, ఆర్‌టిఓ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న బిట్స్ విద్యార్థులు

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*




భూపాలపల్లి పట్టణంలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లోని విద్యార్థులు మానవత్వా న్ని చాటుకున్నారు. హైదరాబాద్‌కి చెందిన అంధుల సోచ్ ఫౌండేషన్ విద్యార్థులు విరాళాల రూపంలో డబ్బులు సేకరించి సంస్థకి సమర్పించి తమ యొక్క మానవత్వాన్ని మరియు ఔదార్యాన్ని చాటుకున్నారు. అంధులకు సంబంధించిన సోచ్ ఆధ్వర్యంలో ప్రముఖ రేలారే రేలా సింగర్ రషీద్ ఆధ్వర్యంలో పాఠశాలలో సంగీత కచేరి నిర్వహించి, విద్యార్థులను అలరించడంతో పాటు, విద్యార్థులలో మంచి స్ఫూర్తిని అందించారు. అలాగే సోచ్ సంస్థ అంధులైన వృద్ధులకు వృద్ధాశ్రమాన్ని నిర్మించాలని దానికి అనుగుణంగా జిల్లాల వారీగా పాఠశాలల నుండి విద్యార్థుల నుండి విరాళాలు సేకరిస్తున్నామని అందులో భాగంగానే బాలాజీ పాఠశాలకు వచ్చామని ఈ సందర్భంగా తెలియజేశారు. విరాళాలు సేకరించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులను అందజేస్తామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే విషయాన్ని గుర్తించి విద్యార్థులందరూ విరాళాలు సేకరించి అంధులందరికి తమవంతు సహాయాన్ని అందించాలనే దృఢసంకల్పంతో విద్యార్థులు కలిసి రావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. స్థానిక బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా విద్యార్థులను మరియు గౌరవ తల్లిదండ్రులను అభినందించారు.

## జిల్లాలో నలుగురు ఎస్సైల బదిలీ

**-ఉత్తర్వులు జారీచేసిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు ఎస్ఐలు బదిలీ అయ్యారు. ఈమేరకు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పలిమెల ఎస్సైగా విధులు నిర్వర్తించిన తమాషా రెడ్డి కాళేశ్వరం ఎస్సైగా బదిలీ అయ్యారు. సిసిఎస్ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన జే. రమేష్ పలిమెల ఎస్సైగా బదిలీ అయ్యారు. అదేవిధంగా భూపాలపల్లి ఎస్సైగా విధులు నిర్వర్తించిన దాసరి సుధాకర్ టేకుమట్ల ఎస్సైగా బదిలీ అయ్యారు. సిసిఎస్ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన మచ్చసాంభమూర్తి భూపాలపల్లి ఎస్సైగా బదిలీ అయినట్లు తెలిపారు.

## గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలని వినతి

*మహాముత్తారం, జనవరి 10, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామపంచాయతిలోని చిన్నతండా, లంబాడిపల్లి, శ్రీపాద కాలనీలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్తులు కొర్లకుంటలో విలేకరులతో మాట్లాడారు. ఈ మేరకు ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాలలో వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వం తమ వినతిని స్వీకరించి, అన్ని అర్హతలు ఉన్న తమ తండాలను కలిపి తక్షణమే గ్రామపంచాయతీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొర్లకుంట మాజీ ఉపసర్పంచులు తిరుపతి, సమ్మయ్య, గ్రామస్తులు కండెల శ్రీను, అర్జున్, రామ్ సందేశ్, ఉదయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**-పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

అందరూ సుఖ సంతోషాలతో ఆయరారోగ్యాలతో వుండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. తెలుగు వారి పండుగ సంక్రాంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ మరియు అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళా సిబ్బంది మరియు న్యాయవాదులు రంగవల్లులతో కోర్టు ప్రాంగణాన్ని మెరిపించారు. విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, న్యాయవాదులు పగడాల ఆనందరావు, మంగళంపల్లి రాజకుమార్, ఎన్.ప్రశాంత్, పరానంది సురేందర్, ఎం.డి. రఫీక్, కే.అక్షయ, జి.ప్రియాంక, మచ్చ వసంత, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ కు భూమి గురించి ఎర్రబెల్లి గ్రామంలో ప్రజా అభిప్రాయ సేకరణ

**వేలేరు జనవరి 10 ప్రభాతవార్త.**

ఈరోజు ఎర్రబెల్లి గ్రామంలో ప్రజాభిప్రాయ తీసుకోవడం గురించి అనకొండ ఆర్డీవో రమేష్ రాథోడ్ సమక్షంలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో ఆర్డీవో మాట్లాడుతూ ఈ కాలువ ద్వారా మీ గ్రామంలో ఉన్న నీటి ఎద్దడిని మొత్తం తగ్గించుకోవచ్చు అని చెప్తూనే ఈ గ్రామానికి కావాల్సిన మొత్తం 19.5 ఎకరాల భూమి అవసర నిమిత్తం సేకరించాలని నిర్ణయించడం జరిగింది దీనికి ప్రజల నుంచి స్పందన కోరగా వారి అభిప్రాయాలను ఈ విధంగా వెలుగుచ్చారు. కొంతమంది రైతులు మాట్లాడుతూ ఈ భూషకరణలో మా యొక్క అనుభవ కాలాల లో ఉన్న సర్వే నెంబర్లు మరియు పేర్లు వేరువేరుగా ఉన్నాయి అని పేర్కొనడం జరిగింది అంతేకాకుండా పంట పొలాల్లో ఉన్న బోరులు బావులను పోగొట్టుకోవడం జరుగుతుంది కావున వాటిని చూసి ఆ కెనాల్ ను రీడిజన్ చేయాలని కోరడం జరిగింది. ఈ వాక్యాలకు ప్రతిస్పందించిన ఆర్డిఓ రమేష్ రాథోడ్ వారిని ఒక అర్జీ రూపంలో మాకు సమర్పించినట్లయితే మేము దాన్ని పరిశీలించి ఉన్నంత మేరకు వాటిని మార్పులు చేర్పులు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కొంతమంది రైతులు వారి వారి అభిప్రాయాలను ఈ విధంగా వ్యక్త పరచడం జరిగింది వారికి ఆధారం మొత్తం అవే బావులు లేదా బోర్లు అవి లేనియెడల మాకు జీవనగతులు లేవు అని చెప్పి చెప్పడం జరిగింది ఎవరి భూములు ఎంత పోతున్నాయి ఆ భూముల వివరాలను మొత్తం చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వారు హనంకొండ జిల్లా ఆర్డీవో రమేష్ రాథోడ్ వేలేరు మండల్ ఎమ్మార్వో కోమి, ఆర్ఐ సురేందర్, సర్వేయర్ కవిత, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ టీ చైతన్య డి ఈ మరియు వేలేరు మండల్ ఎస్సై ఏ సురేష్ గారు పాల్గొన్నారు



## ఇంటికో డప్పు, ఊరుకో లారీ రాజ్యం ఉలిక్కిపడేలా తరలిరండి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్

**పరకాల జనవరి 10 (ప్రభాత వార్త )**

ఎస్సీ రిజర్వేషన్ ఎబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పరకాల మండలం పోచారం గ్రామంలో డప్పు కళాకారుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ... ఇంటికో డప్పు ఊరుకో లారీ రాజ్యం ఉలిక్కి పడేలా ఫిబ్రవరి 7న తరలిరావాలని కోరారు. భారత భూమికున్న చరిత్ర మాదిగలకు ఉందని, ప్రపంచమే లిఖించబోతున్న చరిత్రలో మట్టి మనుషుల మహత్తర పోరాటం అన్నారు. లక్ష డప్పుల, వెయ్యి గొంతుల, మాదిగ హక్కుల ఏబీసీడీ వర్గీకరణ సామాజిక దండోరా ద్వారానే సాధ్యమవుతుందని, ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర రాజ్యంపై వర్గీకరణ దండోరా మా నవ హక్కుల దండోర 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో 30 సంవత్సరాలుగా మా వాటా మాకు కావాలని, అలుపెరుగని పోరాటం నడుపుతున్న మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన లక్ష డప్పుల వెయ్యి గొంతుల పొలికేక జయప్రదం చేయాలని కోరారు. భారతదేశ చరిత్రలో మాదిగలు తరతరాల బానిసత్వాన్ని డప్పు దరువుల ఖడ్గంతో భుజబలం, బుద్ధిబలంతో సమస్త ప్రజానీకానికి సేవలందించిన మట్టి మనుషుల వీర గాధయే ప్రాచీన పురాణ భాగవత కథలుగా నేటికీ చరిత్రగా సింధు, మాష్టా, వాళ్ల మాదిగ చరిత్ర గ్రామాల్లో వీధి భాగవతంగా ఈ చరిత్ర లిఖించబడి వాడుకలో ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణకై అందరం కలిసికట్టుగా హైదరాబాదుకు చేరుకుందాం, మాదిగ ఉపకులాల శక్తి చాటుదాం వర్గీకరణ సాధించుకుందాం భావితరాలకు అభివృద్ధి ఫలాలు అందిద్దాం అని ఆశాభావం వ్యక్తం చేశారు. డప్పు కళాకారుల నూతన కమిటీఎన్నిక రాష్ట్ర కార్యదర్శి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈర్ల సాగర్, కోగిల రవి ఆధ్వర్యంలో డప్పు కళాకారుల సంఘం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా కొయ్యడరాజు, ఉపాధ్యక్షుడిగా జన్ను శంకర్,ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ విజయేందర్, కార్యదర్శిగా ఈర్ల రాజు, కోశాధికారిగా కొయ్యడ అరవింద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కృష్ణ,జంపన్న, సురేష్,రవీందర్,రాజు, రఘుపతి, దినేష్, మొగిలి, రాజయ్య, కృష్ణ, ఎర్రన్న,రాజు, శంకర్,సందీప్,అర్జున్, రాకేష్, సదయ్య, లింగయ్య, సాంబయ్య, సంపత్, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.



## ఏకశిలా టెక్నో స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**ప్రభాతవార్త, హనుమకొండ (విద్యావిభాగం) జనవరి 10 :**

ఏకశిలా టెక్నో స్కూల్, కిట్స్ కాలేజీ రోడ్, పెంబర్తి, హసన్పర్తి నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థిని విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి ఈ వేడుకలకు హాజరయ్యారు. ఆడపిల్లలందరూ రంగవల్లులతో అలరించగా, మగ పిల్లలు పతంగులు ఎగురవేస్తూ కేరింతలతో పండుగ వాతావరణంలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా బొమ్మల కొలువును నిర్వహించారు. పాల పొంగులు , బోగి మంటలు వేయటమే కాకుండా చిన్న పిల్లల మీద బోగి పండ్లు వేసి ఆశీర్వదించారు. అంతేకాకుండా హరిదాసుల హడావుడి, కోడి పందాలు, కోలాటాలతో ముందస్తు సంక్రాంతి పండుగను అలరించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి పండుగలు నిర్వహించడం వల్ల మన యువతరాలు సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడానికి సహాయపడతాయని, పాఠశాలలు సాంప్రదాయాలను సజీవంగా ఉంచడానికి వేదికలుగా పని చేస్తాయని మరియు విభిన్న సాంస్కృతిక పద్ధతులు , వాటి విలువలను విద్యార్థులకు పరిచయం చేస్తాయని తెలిపారు. పండుగలను విద్యార్థిని విద్యార్థులు కలిపి జరుపుకోవడం వల్ల వారి మధ్య ఐక్యత పెంపొందిస్తుందని, వివిధ నేపథ్యాల నుండి విద్యార్థులు ఒకచోట చేరి ఒకరి సంస్కృతి గురించి మరొకరు నేర్చుకుంటారని తెలిపారు. పాఠశాలల్లో సాంప్రదాయ పండుగలు జరుపుకోవడం మరింత సమగ్రమైన, గౌరవప్రదమైన, చక్కటి విద్య అనుభవానికి దోహదపడుతుందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీమతి గౌరు సువిజ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ స్వర్ణ రాజు, అకాడమిక్ ఇంచార్జ్ రాంప్రసాద్, పవన్, శ్రీనివాస్ , వీరేశం , ధనలక్ష్మి , కీర్తన, మాధవి తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

**జనవరి 10, ప్రభాతవార్త బాలసముద్రం**

:వార్త జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం అమలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మంచి వార్తలు రాసిన వార్త యాజమాన్యానికి, వార్తా కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఆర్టీసీ అభివృద్ధికి పత్రికా పరంగా మరింత సహాయ సహకారాలు అందించాలని వార్త యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) కేశరాజు భానుకిరణ్, వరంగల్ వార్త స్టాఫ్ రిపోర్టర్ టీవీ రాజు, హనుమకొండ బాలసముద్రం రిపోర్టర్ ఎమ్మెస్ రావు, సుబేదారి రిపోర్టర్ ఆర్. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.






## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

**జనవరి 10, ప్రభాతవార్త బాలసముద్రం :**

వార్త జాతీయ దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్ను వర్ధన్నపేట శాసనసభ్యులు కే నాగరాజు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ఎన్నో ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నందుకు వార్త యాజమాన్యానికి, వార్త కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇకముందు కూడా వార్త తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కే. నాగరాజు తో పాటు పార్టీ ముఖ్యులు, మరియు వార్త హసన్పర్తి రిపోర్టర్ సదానందం, కేయూ రిపోర్టర్ రమేష్, బాలసముద్రం రిపోర్టర్ ఎమ్మెస్ రావు లు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ఆర్డీవో నారాయణ

**పరకాల, జనవరి 10( ప్రభాత వార్త )**

యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని ఆర్డీవో డాక్టర్ కే నారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద జీవితము సమాజంలో యువత పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నారాయణ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అనే అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. నీలోనే శక్తి దాగి ఉంది నీవు ఏదైనా సాధించొచ్చు అంటూ యువతలో ప్రేరణ నింపి యువతకు రోల్ మోడల్ గా నిలిచిన గొప్ప వ్యక్తి వివేకానందాన్ని కొనియాడారు. నేటి సమాజంలో యువత స్వామి వివేకానందన స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు అనంతరం సిఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ తన ఉపన్యాసాలతో ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన స్వామి వివేకానంద మహోన్నత వ్యక్తి అని ఆయన గురువైన రామకృష్ణ పరమహంస పేరుతో రామకృష్ణ మఠాన్ని స్థాపించి ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలుచేపట్టడం జరిగిందన్నారు. సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని తమ లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించద్దని అన్నారు. ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం చదువుపై శ్రద్ధ చూపి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పురపాలక సంఘం చైర్మన్ అనిత రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ సుష్మ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలను చిన్నప్పటినుండే అలవర్చుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేవూరి విజయ పాల్ రెడ్డి , సిటిజన్ ఫోరం కమిటీ సభ్యులు ఆర్పి జయంత్ లాల్ , బండి సారంగపాణి , గందే వెంకన్న, చోలేటి సునందర్, వీరేష్ రావు బెజ్జంకి కరుణాకర్,పాలకుర్తి తిరుపతి, పున్న ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి


### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్



**ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :** ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా గాని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందనే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ ఆరోపిస్తూ స్థానిక కలెక్టరేట్లో ఏ.ఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో విద్యార్థి నిరుద్యోగులకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే నిరుద్యోగ యువత కోసం యూత్ డిక్లరేషన్ కమిషన్ వేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన గాని ఇంతవరకు వారిచ్చిన హామీ యూత్ డిక్లరేషన్ మరియు యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఏటా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 4000 ఇస్తామని జాబ్ కాలెండర్ వేస్తామని హామీ ఇచ్చారని జాబ్ కేలండర్ వేసినప్పటికీ దాని నియమ నిబంధనలకు అనుగుణంగా ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని అన్నారు. వెంటనే యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి. అదే విధంగా ప్రభుత్వం పదవి విరమణ పొందే ఉద్యోగుల వయసు పెంపు ప్రతిపాదనలను రూపొందిస్తుందని దానివల్ల నిరుద్యోగ యువతకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. 50 సంవత్సరాల వరకే ఉద్యోగులు పనిచేయడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని మళ్ళీ వారి పదవి విరమణ వయసు పెంపు ప్రతిపాదన చేయడం అంటే నిరుద్యోగులను నిండా మోసం చేయడమేనని అన్నారు. కావున పదవి విరమణ వయసు పెంపు ప్రతిపాదనలు ఉపసంహరించుకొని ఆయా ఖాళీలను ఉద్యోగాల భర్తీ కి నోటిఫికేషన్ ఇచ్చే వెంటనే నిరుద్యోగుల అందరికీ ఉపాధి కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ములుగు జిల్లా కమిటీ డిమాండ్ చేయడం జరుగుతుంది లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కలువల రవీందర్ జిల్లా నాయకులు సద్దాం హుస్సేన్ చంటి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు యువత సిద్దంగా ఉండాలి

### గ్రామాల అభివృద్ధి యువతఖితోనే సాధ్యం.
### అచ్చునూరి కిషన్ ముదిరాజ్ ఎమ్మెల్సీ
### తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు.



**ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు యువత సన్నద్ధం కావాలని, రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగ కుండా, మహానీయులను, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత అత్యధికంగా బరిలో నిలిచి, గ్రామాల అభివృద్ధిఖియే యువతితో సాధ్యం అవుతుందని ప్రజలను చైతన్య పరుస్తూ, తెలంగాణా తొలి,మలిదశ ఉద్యమం అనేది విద్యార్థి, నిరుద్యోగ యువత తోనే ఉప్పెనలా ఎగిసిపడి యావత్ తెలంగాణ సమాజాన్నే చైతన్యం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో యువత పాత్ర అమోఘం, అద్భుతం అని గుర్తెరిగి తెలంగాణ ఉద్యమాన్ని, మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని సమాజం లో అందరికి ఆదర్శంగా ఉంటూ, ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా, రాజకీయ పార్టీల నాయకుల మాటలకు, వారి ప్రలోభాలకు లొంగకుండా, గ్రామాల అభివృద్ధి యువతఖి తోనే సాధ్యం అవుతుందని ప్రతి ఒక్క యువతి యువకులు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేసి యువ శక్తి సత్తా ఏంటో నిరూపించుకోవాలని యువకులకు పిలుపునివ్వడం జరుగుతుంది అని నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# బాలాజీ విద్యాసంస్థలో సంక్రాంతి సంబరాలు

# సాంప్రదాయాలను కాపాడుకోవాలి

### విద్యాభివృద్ధికి బిట్స్ పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయం

### ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్



**ములుగు, జనవరి 11, ప్రభాతవార్త** ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి గారు విచ్చేసి ఉపాధ్యాయ బృందానికి మరియు విద్యార్థిని విద్యార్థులకు ముందస్తుగా సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీ బానోత్ రవిచందర్ గారు విచ్చేసి సంక్రాంతి పర్వదినాన్ని ఉద్దేశించి పూర్వకాలం నాటి ముగ్గుల యొక్క విశిష్టతను తెలియజేయడం జరిగింది. ఆ సంప్రదాయాన్ని ప్రోత్సహించిన పాఠశాల యజమాన్యాన్ని కొనియాడారు. మరియు ముగ్గుల పోటీలలో పాల్గొని విద్యార్థినిలను బహుమతులు అందజేయడం జరిగింది. సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొలగాని రజనీకాంత్ గారు సంక్రాంతి పర్వదినాన్ని ఉద్దేశించి భోగి మంటలు మరియు పిండివంటల విశిష్టతలను, హరిదాసుల, పాడిపంటల యొక్క ప్రాముఖ్య తను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యా సంస్థల కోశాధికారి శ్రీమతి డాక్టర్ వనజ మేడం గారు, సెక్రటరీ డాక్టర్ జి రాజేశ్వర్ రెడ్డి గారు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీపీస్ బరిగల పల్లి స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

### సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి
### ప్రధానోపాధ్యాయులు తిరునగరి మనోహర్



**ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :** ములుగు మండలం బరిగల పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. బాలికలు పాఠశాల ఆవరణలో అందమైన రంగవల్లులు చేశారు. విద్యార్థులుగాలి పటాలు ఎగరేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు తిరుణహరి మనోహర్, ఉపాధ్యాయుడు యం డి ఇర్ఫాన్ పాషా అంగన్ వాడి టీచర్ ప్రమీల పాల్గొన్నారు.

# సూరయ్య సార్ ఔదార్యం

*ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :*



ములుగు మండలంలోని మహమ్మద్ గౌస్ పల్లె ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రిటైర్డ్ టీచర్ దుర్గం సూరయ్య నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిల్లతో పాటు గ్రామర్, రామప్ప టెంపుల్ బుక్ పుస్తకాలు శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కీ సమ్మయ్య ఉపాధ్యాయులు, పి. జయలక్ష్మి పి. వెంకటలక్ష్మి బి. సమత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# నిషేధిత చైనా మాంజాను అమ్మితే కఠిన చర్యలు

### పసర ఎస్సై అచ్చు కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిపసర ఎస్, ఐ. అచ్చు కమలాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. చైనా మాంజా విక్రయాలపై ఎస్సై ఉద్దేశించి మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజాతో ఎన్నో అనర్థాలు ఉన్నాయని, నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని,దానివలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చైనా మాంజా ఎక్కువగా విక్రయించే పసర చౌరస్తా లో ఉన్న దుకాణాలను తనిఖీ నిర్వహిస్తున్నామని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారుచేసే ఈ చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా మారడంతో పాటు,చైనా మాంజా వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, చైనా మాంజా విక్రయాలు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగరవేసే క్రమంలో ఎన్నో పక్షులు సాధారణ ప్రజలు కూడా ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. చైనా మాంజా పై రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిందని,పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 అమ్మిన, కొనుగోలు చేసిన నేరమే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పసర ఎస్, ఐ. అచ్చు కమలాకర్ తెలిపారు.

# రాయిని గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎం అండ్ హెచ్ ఓ

*ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :*

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు రాయినిగూడెం పరిధిలోని, జంగాలపల్లి గ్రామంలోనీ, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కేంద్రాన్ని సందర్శించి, వైద్య సేవలకు వచ్చిన రోగులు మరియు వైద్య సిబ్బందితో మాట్లాడుతూ,



జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మరియు ఆరోగ్య సూత్రాల పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను ఆరోగ్యం పంతులుగా చేయాలని తెలిపారు. రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, మందులతో పాటు మంచి పోషకాహారం తీసుకోవాలని, దానితోపాటు శారీర శ్రమ చేయాలని, అప్పుడే బిపి. షుగర్ లాంటి వ్యాధులు అదుపులో ఉంటాయని తెలిపారు. ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ గ్రామంలోని శానిటేషన్ కమిటీ మీటింగ్ మరియు అంగన్వాడి సెంటర్లో నిర్వహించే వి. హెచ్. యన్ డి .సందర్భంగా వచ్చే గర్భిణీ స్త్రీలకు మరియు పాలుచు తల్లులకు పోషకాహారం పై, తల్లిపాలు మరియు వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని చెప్పారు .అటు తరువాత ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్వహించే ఓపి రిజిస్టర్ టీబి మరియు అసంక్రమిక వ్యాధుల రిజిస్టర్ లను మరియు మందుల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డెమో ఇంచార్జ్ సంపత్, ఆరోగ్య కార్యకర్త రమ మరియు చికిత్సకు వచ్చిన రోగులు పాల్గొన్నారు.

# పసర ఉన్నత పాఠశాలలో అభ్యసన సామాగ్రి పంపిణీ

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థుల వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని 12 వేల రూపాయల విలువచేసే అభ్యసన సామాగ్రి ని,ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ పుస్తకాల వితరణ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు దాత అయిన కాట్రగడ్డ సతీష్ మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థుల ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు తద్వారా ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మా జీ ఎంపీసీ పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు సూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఎంత కష్టపడి చదివితే అంతగా ప్రోత్సహించడానికి పూర్వ విద్యార్థుల సంఘం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బ క్రాంతికుమార్ ప్రచార కార్యదర్శి రామరాజు సభ్యులు సమేశ్వరరావు,భిక్షు రాథోడ్,ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## విద్యార్థులకు సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగోలి పోటీలు..

*ఏటూరునాగారం రూరల్, జనవరి 10(ప్రభాతవార్త).*



ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగోలి ( ముగ్గుల) పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు " మెహందీ బ్రైడల్ ఆర్ట్ కాంపిటీషన్స్ " నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలను గురించి కళాశాల ప్రిన్సిపల్ డా బి రేణుక ప్రసంగిస్తూ అన్ని మతాల కు చెందిన విద్యార్థులందరూ ఈ ముగ్గుల పోటీలు మరియు మెహందీ పోటీలలో పాల్గొని వారి కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా భారతదేశ మత సామరస్యాన్ని మరియు భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, డి నవీన్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సిహెచ్ వెంకటయ్య, ఐక్యూఏసీ కన్వీనర్ పి జ్యోతి, సంపత్, జీవ వేణి, రమేష్, మున్ని, విజయలక్ష్మి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



*ఏటూరునాగారం రూరల్, జనవరి 10(ప్రభాతవార్త).*

రామన్నగూడెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వాముల ఆలయంలో శుక్రవారం రోజున నిర్వహించిన ముక్కోటి ఏకాదశి వేడుకలు అంగరంగ వైభోవంగా జరిగాయి. పురోహితులు పుల్లయ్య చార్యుల సమక్షంలో ఉదయం 6 గంటల నుండి అభిషేకాలు నిర్వహించగా భక్తిశ్రద్ధలతో వచ్చిన భక్తులు స్వామి వారి అభిషేక కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వాదం పొందారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం అంత రామనామ స్మరణతో మార్మోగింది. అనంతరం సాయంకాలం ఉత్సవ విగ్రహాలను శోభాయాత్ర గా డప్పు చప్పులతో, కోలాటాల నడుమ తీసుకెళ్లగా గ్రామస్థులు కొబ్బరి కాయలు కొట్టి హారతి పట్టి దీవెనలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కారం పోశాలు, అయ్యప్ప స్వాముల సంఘం గురుస్వామి అల్లి శ్రీనివాస్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బొల్లే ఆదినారాయణ, మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ, కమిటీ సభ్యులు బండారి నర్సింహులు, తదితరులు ఉన్నారు.

# అడ్డగోలుపనులు,,,, ప్రయణికులు అవస్థలు!!

### పట్టించు కోనివిధంగా అధి కా రులు

### రోడ్డుకొట్టుకుపోయినపట్టించుకోరా?

### కోట్లనిధులతో దుబారపనులు

**తాడ్వాయిప్రభాతవార్త(10జనవరి)** ప్రయణికులకోసం నిర్మిస్తున్న రోడ్డుబారీ వర్షాలకు కొట్టుకుపోయి గుంతలుపడ్డాయి. తాడ్వాయిలోని మసీదు ఎదురుగా రోడ్డుపనులు నాణ్యతగా చేయలేదు కొట్టుకుపోయిన గుంతలవద్ద కాంట్రాక్టర్ గుంతలు పూడ్చేందుకు మట్టికుప్పలు పోశారు.చాలారోజులు కావస్తుంది. ప్రయణికులు, అధికారులు ప్రతీరోజు చూస్తునే ఉన్నారు. కాని రోడ్డు వెంటవెల్లే పశువులు ఆ కందకాల్లో పడికాళ్లు విరిగే అవకాశం ఉందం టున్నారు. ఇదిలా ఉండగా బస్టాండు ఎదురుగా చేసిన కాలువపైన నిర్మించిన బిల్లపనులు నాణ్యతా చేయలేదని పగుళ్లు తేలాయని సి పి ఎం పార్టీ జిల్లాసీనియర్ నాయకుడు దాసరి కృష్ణ ఆరోపించారు. కిలోమీటర్ పొడవున సైడు కాలువను నిర్మించుటకు ప్రభుత్వం రూ.2.75 కోట్లను నేషనల్ హైవే ద్వార పనులకు నిధులను మంజురి చేసిందన్నారు. ఈవిదంగా కాలువ పనులు నాణ్యతగ లేక మూన్నాళ్లకె పోతాయన్నారు. ఏడాదికాలంగా పనులను చూసెందుకు ఏనాడుకూడ అధికారులు రాలేదన్నారు. అంతేకాకుండా పనులు కూడ కాలయాపనలో చేస్తున్నారని తెలిపారు. కనీసం





క్వాలిటి అధికారులు కూడ సందర్శించక పోవడం విడ్డూరంగా ఉందని ద్వజ మెత్తారు. రోడ్డు, కాలువ పనులపేరుతో కోట్ల రూపాయలు దుర్వినియోగం చేయడమె అవుతుందన్నారు. రాజుల సోమ్ము రాళ్లపాలు అనే చందంగా ఉందన్నారు.వర్షాకాలం రోడ్డుపైగాని ఇండ్లచుట్టు నిలిచిన నీళ్లన్ని డ్రైనేజి కాలువద్వార వెల్లితె స్తానికిలకు ఇబ్బందు లు ఏర్పడవనె ఉద్దేశ్యంతో ప్రభుత్వం కోట్లాదిరూపాయలను వెచ్చించి సైడుకాలువలను నిర్మించు తుంది. సైడుకాలువ పనులు ఇషా ్టరాజ్యంగా చేయడంతో పనులు ఏడాదిపాటు ఉండటం లేదు ప్రభుత్వలక్షం నెరవేరకుండానె పోయిందంటున్నారు. ప్రయణికిలు, స్థానిక ఇండ్ల యజ మానులు ,,ఇబ్బందులు పడుతున్నారు. ఏడాదిక్కదటె పూర్థికావలసిన డ్రైనేజి పనూలు మళ్లీవర్షాకాలం వస్తె ఇబ్బందులు తప్పేవిధంగా లేవంటున్నారు.

## బిజెపి మండల పార్టీ అధ్యక్షునిగా చక్రవర్తి

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం:*



భారతీయ జనతా పార్టీ ఏ టురునాగారం మండల పార్టీ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన వినుకొల్లు చక్రవర్తిని నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం జిల్లా ఇన్చార్జి విజయ్ చందర్ రెడ్డిలు ములుగు లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రకటించారు ,.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చక్రవర్తి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి జిల్లా కార్యవర్గానికి తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు .మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసిఅత్యధిక మెజార్టీ సాధించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# కాటాపురంలో ముక్కోటి ఏకాదశి పూజలు!!

**తాడ్వాయి ప్రభాతవార్త(10 జనవరి)** ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్క రించుకుని మండలంలోని కాటాపురం రామాలయంలో శ్రీసీతారాములకు పూజలు నిర్వహించారు. గ్రామంలోని వారంతా ఇండ్లలో శుభ్రంగా పసుపు, కుంకుమలు పూలతో అలంకరించారు. పవిత్రస్నానాలుచేసి నూతన వస్త్రాలను ధరించి మంగళల హారతలతో గ్రామంలోని రామాలయంకు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. గుడిలో పూజలు చేసి కుటుంబం అంతాపిలా ్లపాపలతో సల్లంగ ఉండాలని మొక్కులు సమర్పించారు. పెరుకవాడ బెస్తగుంపు గౌడకాలనీ,,ఎస్సీకాలనీ, ఐలాపురం, భక్తులు అయ్యగారి మంత్రోశ్చరణలతో ఆశీర్వాదం పొందారు. శ్రీ సీతారాములను ఊరేగింపు చేశారు. వాడవాడల్లో మహిళలు మంగళ హారతులు పట్టారు. ముక్కోటి వైకుంటం కార్యక్రమం ఉన్నందున,ఒకరోజు ముందుగానే గుడిచుట్టు చెత్త, చెదారం పిచ్చిమొక్కలు ఉండగా ట్రాక్టర్ సాయంతో పులి, పెద్దనర్స య్య, పెద్దమనస్సుతో పనులుచేయించి అందరి,మన్ననలు పొందారు. ముందుగానే ఈ కార్యక్రమానికి టెంటౌజ్ మల్లయ్య, ముట్టెని లక్ష్మయ్య, కుసుమ వెంకటేశ్వర్లు, గడ్డం,కిరణ్ కుమార్, కమ్మ శ్రీనువాస్,ఏడుకొండలు సాయ సహకారాలు అందించి చేదోడు వాదోడుగ నిలిచారు. పెద్ద మనుషుల సేవలు మరువలేనివిగ ఉన్నాయి. పంబాపురంలో,,,,,,,,, రాజరాజేశ్వరి ఆలయంలో ముక్కోటి మొక్కులు పూజలు చేశారు. గ్రామంలోని మహిళలు గుడికి చేరుకుని పూజలు చేశారు. పండ్లు పలహారం తీసుకుని ఈరోజంతా ఉపవాసం ఆచరించారు. నర్సా పురంలో,,,,,,,,, నర్సా పురంలోని రామా లయంలో గ్రామస్తులు పూజలు చేసి మొక్కులు సమర్పించారు. మండలంలోని పలుగ్రామాల్లో ముక్కోటి ఏకాదశి పండుగవలె నిర్వహించారు.



# బిజెపి మండల అధ్యక్షుడుగా మార్క సతీష్ నియామకం

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల బిజెపి నూతన అధ్యక్షులుగా మండలంలోని దుంపెల్లి గూడెం గ్రామానికి చెందిన మార్క సతీష్ నియమితులైనట్టు రాష్ట్ర పార్టీ నియమించిన ఎన్నికల సంఘటన పర్వ్ ములుగు జిల్లా ఇన్చార్జి డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ..నా ఎన్నికకు సహకరించిన గ్రామ బూత్ అధ్యక్షులు,మండల నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. 2015 వ సంవత్సరంలో నరేంద్ర మోడీ నాయకత్వానికి, మచ్చలేని పరిపాలనను చూసి ఆకర్షితులై పార్టీలో చేరనన్నారు. నీతి నిజాయితీగా కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేశానని, 2016లో మండల ఉపాధ్యక్షులుగా, 2017లో మండల అధ్యక్షులు లేని సమయంలో మండల కన్వీనర్గా పార్టీ బాధ్యతలు తీసుకొని నడిపించడం జరిగింది అన్నారు. అదేవిధంగా 2024 సెప్టెంబర్ నెలలో ఉన్న మండల అధ్యక్షుని రాజీనామా వలన అనివార్య పరిస్థితులలో రెండవసారి మండల కన్వీనర్ గా జిల్లా అధ్యక్షుడు బలరాం నియమించిన తర్వాత పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేదిశగా పార్టీ సభ్యతలను అత్యధికంగా చేసి జిల్లాలో చేపట్టి తన సమర్థతను నిరూపించుకోవటం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా ఉండి కష్టపడి పనిచేసినందుకు అధిష్టానం గుర్తించి అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు. జిల్లా రాష్ట్ర జాతీయ అధ్యక్షుల సారథ్యంలో బిజెపి పార్టీ బలోపితం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ క్రీడల ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త జనవరి 10*

ఆధ్యాత్మిక సాహితి క్రీడాల పట్ల సామాజిక బాధ్యత కలిగి ఉండాలి ఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు. నేటి యువతలో గ్రామీణ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలిఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు. నేడు రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో నిర్వహించిన కబడ్డీ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొని,క్రీడాలను ప్రారంభించి క్రీడాకాలకు శుభాకాంక్షలు తెలిపిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు. మొదటి ఆటలో క్రీడాకారులతో పాటు కబడ్డీ ఆట ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారుఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ మరుగున పడుతున్న గ్రామీణ క్రీడలను సంక్రాంతి పర్వదినం సందర్భంగా,జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు తెలిపారు సాంప్రదాయ క్రీడా ఆయన కబడ్డీ నిర్వహించడం సంతోషదాయకమని, నేటి యువతలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు, క్రీడల మీద మక్కువతో సీఎం, రేవంత్ రెడ్డి గారు స్పోర్ట్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపినారు. ఆధ్యాత్మిక సాహితి క్రీడల పట్ల అందరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలిచిన క్రీడాకారులు గెలుపును నిలుపుకోవాలని,ఓడినవారు గెలుపు కోసం ప్రయత్నించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,పాలకుర్తి సోమనాద ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రేడ్డి, తాజా మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య,మరియు మండల ముఖ్య నాయకులు,మచ్చ నిల్లయ్య,గోవర్ధన్ రెడ్డి ,వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పుల్లూరు దామోదర్ రెడ్డి,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బండి రాజేంద్రప్రసాద్,మండల ముఖ్య నాయకులు,మాచర్ల ప్రభాకర్,మచ్చ నిల్లయ్య,గోవర్ధన్ రెడ్డి, కోతి వీరన్న, గార బిక్షపతి,ఉల్లెంగుల యాదగిరి, మల్యాల నరసింహమూర్తి,ఎస్కే రఫీ,చిట్యాల వెంకన్న,దేదావత్ రామ,పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఫెరోజ్,మండల యూత్ నాయకులు అయిత కమలాకర్, అయిత నగేష్, గిరిగాని వేణు, ఎనాగందుల సంతోష్,అశోక్, బక్కతట్ల శేఖర్, గుగులోతు నరేందర్, నాగరాజు,క్రీడాకారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## ముగుస్తున్న పదవీకాలం !

### సమస్యలు పదిలం పురపాలక అభివృద్ధి తీరు

*(పరకాల ప్రభాతవార్త)*

పరకాల పురపాలక సంఘం పదవీకాలం జనవరి 25నాటికి ముగియనుంది. పదేండ్ల పాటు రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో కొనసాగింది. ఆ పాలక వర్గం పదవీకాలం 2025 జనవరి 26తో పూర్తి కానుంది. ఈ క్రమంలో చివరి దశ చేరిన పదవీకాలంలో బీఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్ లు అధికార పార్టీ అయిన కాంగ్రెస్ చేరిపోయారు. తమ ఉనికి ప్రతిష్టాపించుకోవడానికి ముందు జాగ్రత్త పడ్డారని బీఆర్ఎస్ కౌన్సిలర్ లపై విమర్శలున్నాయి. ఈ పదేండ్ల కాలంలో రెండుసార్లు అధికారం చేపట్టిన కౌన్సిలర్ లు ఏ ఒక్క కాలనీలోనూ సైడ్ కాల్వలు మరమ్మతు గానీ, నిర్మాణం గానీ చేయలేదని పురపాలక జనం తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కొన్ని కాలనీల్లోని జనం దోమల సామ్రాజ్యంలో దుర్భర జీవనం గడుపుతున్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నయా పైసా పనులు కూడా చేయలేదని ఆరోపిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభం కాకముందు లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే ఎక్కడా వర్షపునీరు నిలువకుండా డ్రైనేజీలకు అనుసంధానం చేయాలని ఆదేశించారు. అలాగే మమతానగర్ ప్రాంతంలో గుంటల్లో పెరిగిన తుంగను తొలిగించాలని, ఖాళీ ప్రదేశాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలిగించాలని పురపాలక అధికారులను ఆదేశించినా బేఖాతరు చేశారు. ప్రస్తుతం ఆ లోతట్టు ప్రదేశం చిట్టడవి తలపిస్తోంది. అందులో దోమలు సామ్రాజ్యం నెలకొల్పుకుని జనాలను వ్యాధి గ్రస్తులను చేస్తున్నా స్థానిక కౌన్సిలర్ పట్టించుకున్న పాపానా పోలేదని జనాలు ఆరోపిస్తున్నారు. కాగా రాబోయే పురపాలక సంఘం ఎన్నికల్లో సిట్టింగ్ కౌన్సిలర్ లు పోటీ చేస్తే మళ్లీ వారు గెలుస్తారా..? అనే సందేహాలను విజ్ఞులు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ మారి ఉనికిని నిలుపుకోవాలనే వారి ఆశ నెరవేరేనా..?



## అజంజాహి మిల్లు భూములను కాపాడండి..

### కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన తెలంగాన ఉద్యమకారులు..

*జనవరి 10, ప్రమాద వార్తలు వరంగల్ కలెక్టరేట్ :*

వరంగల్ నగరంలోని ఆజంజాహి మిల్లు భూములపై జ్యుడీషియల్ విచారణ జరిపించి భూములను కాపాడాలని కోరుతూ ఈ రోజు వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షల వేదిక మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ కే తలమానికమైన అజాంజాహి మిల్లును 1991 నుండి నిర్వీర్యం చేస్తూ రాజకీయ కుట్రలకు బలిచేసి, 2002 లో పూర్తి గా లాక్ ఔట్ చేసి, మిల్లులో పని చేస్తున్న కార్మిక కుటుంబాలను రోడ్డున పడేసి, వారి ఆత్మహత్యలకు కారణమైన గత ప్రభుత్వాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్మికుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ మిల్లు భూములపై కన్నేసి బినామీ పేర్లతో కబ్జాలు చేసాయనీ, మిల్లు సంబంధించిన 227 ఎకరాల భూములలో కుడా 117 ఎకరాలు మరియు హౌసింగ్ సొసైటీ వారికి 65 ఎకరాలు, రాంకీ వారికి 30 ఎకరాలు అమ్మినట్లుగా ప్రచారంలో ఉన్నది. మిగిలిన భూమి ఎక్కడ ఉన్నదో అధికారులు ఇప్పటి వరకు నిర్ధారించలేదు, మిగులు భూమిని కబ్జాదారులు కాజేసారని ప్రజలలో చర్చ జరుగుతున్నది, అట్టి మిగులు భూములను జ్యుడీషియల్ విచారణ జరిపించి, అలాగే కార్మిక యూనియన్ భవనాన్ని ఆక్రమించు కోవడానికి నకిలీ దస్తావేజులు సృష్టించి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాని కోరుతూ, సుప్రీం కోర్టు తీర్పును అమలు చేసి, మిల్లు భూములలో కార్మికులకు నివాస స్థలాలను కేటాయించి, ప్రభుత్వ నిజాయితీని నిరూపించుకోవాలని ఉద్యమ కారుల ఆకాంక్షల వేదిక మరియు వివిధ ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి. వినతి పత్రం ఇచ్చిన వారిలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్, సీ పీ యూ ఎస్ ఐ జిల్లా కార్యదర్శి గడ్డం శరత్, మహాత్మ జనాధికార సమితి అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక హన్మకొండ నాయకులు నవరత్న ఆనంద్. వరంగల్ ఉద్యమ నాయకులు అయితం నగేష్, కాజీపేట ఉద్యమ నాయకులు గోపనబోయిన రాజు, రఘు, ఎండీ హాజీ, గౌస్, షేక్ బాబు, బరిగెల కృష్ణ, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు మాదాసు సురేష్, అసంఘటిత కార్మిక సంఘం అధ్యక్షుడు నల్నిగటి చంద్రమోళి, మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# రైతులకు బోనస్ ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

### - నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త*

రైతులకు బోనస్ ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా ఎగవేతకు సన్నాలను బోనస్‌తో కుట్ర చేస్తుందని రైతులకు రుణమాఫీ, రైతుభరోసా బోనస్



చెల్లించడంలో విఫలమైందన్నారు. 33,958 మంది రైతులకు బోనస్ అందించకపోవడం కాంగ్రెస్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. రైతు రుణమాఫీ పూర్తి చేస్థాయిలో చేయలేదని, కాంగ్రెస్ పాలనలో రైతన్న బతుకు ఆగం అవుతుందన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారుకు రాజకీయ కక్ష్య సాధింపు చర్యలు, పేదోళ్ల ఇండ్ల కూల్చివేతపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం బోనస్ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులను ఆదుకోవడంలో విఫలమైందని, రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పి చివరకు కేవలం వారికి సన్న రకాలను మాత్రమే చెల్లిస్తుందన్నారు. వడ్లు కొనుగోలు చేసి నెల రోజులు గడిచినా రైతులకు ఇప్పటి వరకు బోనస్ అందడం లేదన్నారు. యాసంగి పంట కాలం ప్రారంభమై రైతు వ్యవసాయం పనులు చేసుకుంటుంటే వారికి పెట్టుబడి సాయం కిందా అందవలసిన రైతు భరోసా అనేక షరతులు విధించి రేపు మాపు అంటూ ఆలస్యం చేస్తున్నారని, రైతులు వర్షాకాలం పండించిన పంటలను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లిస్తామని చెప్పి రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి బోనస్ చెల్లించకుండా మోసం చేస్తుందన్నారు. యూరియా కొరత కరెంటు కోత, రైతు భరోసా, బోనస్ అందక రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు.

## భక్తి శ్రద్దలతో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పూజలు

*నెక్కొండ, జనవరి 10, ప్రభాతవార్త*

నెక్కొండ బొడ్రాయి అంజనేయ స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకదాశి సందర్భంగా రాముల వారికి పూజలు నిర్వహించి ఆలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు సతీమణి సంధ్యారాణి స్వామి వారి పూజల్లో పాల్గొని ఆలయ ధర్మకర్త సోమసత్తిరెడ్డి భవాని, ఆలయ ఎక్స్ ఫిషియో సభ్యులు బూర్గుపల్లి భవితేజ భక్తులు నంగునూరి వెంకటేశ్వర్లు దంపతులు చల్లలక్ష్మారెడ్డి, విజయ నంగునూరి రాజమౌళి ఉమారాణి, పత్తిపాక లింగాచారి దంపతులు తదితరులు స్వామి వారికి పూజలు నిర్వహించారు.

దుగ్గొండిలో...

మండలంలోని కేశవపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో తిమ్మంపేట లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తులు ఆలయంకు వెళ్లి తమ మొక్కులను అప్పచెప్పుకొని తమ కోరికలను నెరవేర్చాలంటూ ఆ దేవున్ని వేడుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కంది తిరుపతిరెడ్డి పూలమ్మ, జితేందర్‌రెడ్డి సరళాదేవి దంపతులు, భక్తులు రాంబాబు, పూజలు రాము తదితరులు పాల్గొన్నారు.



## జాతరపై ఇంటెలిజెన్స్ నిఘా......

### అక్రమ వసుళ్లపై ప్రత్యేక దృష్టి.....

*భీమదేవరపల్లి జనవరి 10 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన వీరభద్ర బ్రహ్మోత్సవాలపై ఇంటలిజెన్స్ ప్రత్యేక నిఘా పెట్టింది.. గత బ్రహ్మోత్సవాల లో అక్రమ దందా, అక్రమ వసూళ్ల జరిగి దేవాలయానికి గండి కొట్టడంతో ఇంటలిజెన్స్



నిగా పెట్టిందని విశ్వసనీయవర్గాలు గుసగుస పెడుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల జరిగే మూడు రోజుల ముందే ఇంటెలిజెన్స్ ప్రత్యేక అధికారులు తోపాటు బృందం అక్రమ దందాలపై అక్రమ వసుళ్ళపై సమాచారం సేకరించి పకడ్బందీ ఏర్పాట్లు పెట్టిందని తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల ద్వారా భక్తజనం అధిక సంఖ్యలో జాతరకు హాజరయ్యే అవకాశం ఉన్నందున భక్తులు కోరమీసాలు, గుమ్మడికాయలు, ముడుపులు చెల్లించుకోవడానికి హాజరయ్య క్రమంలో దళారులు దందాగాళ్లు అక్రమ వసులకు తెగబడే అవకాశం ఉన్నందున ఇంటెలిజెన్స్ ,పోలీస్ బృందం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలియ వచ్చింది

## గురుకుల ప్రవేశ పరీక్ష పై హిందీ ఉపాధ్యాయురాలి ప్రచారం

*జనవరి 10, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

ఉమ్మడి జిల్లాలోని 202526విద్యాసంవత్సరంలో సాంఘిక సంక్షేమ గురుకులాలతో పాటు బిసి, ట్రైబల్ వెల్ఫేర్ మరియు జనరల్ గురుకులాల్లో ప్రవేశ పరీక్ష అవగాహన కార్యక్రమంలో భాగంగా హన్మకొండ హంటర్ రోడ్డులో ఉన్న ధర్మసాగర్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు మాడిశెట్టి సుధ, ప్రిన్సిపాల్ సల్ల శైలజ



ఆధ్వర్యంలో వరంగల్ ఆటో నగర్ లో ఉన్న గిర్మాజి పేట ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలను సందర్శించి.గురుకులాల్లో ప్రవేశం కోసం నాల్గవ తరగతి మరియు 6 నుంచి 9తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరిని ఫిబ్రవరి 1వతేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 23న జిల్లాకేంద్రాలలో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా గురుకుల పాఠశాలలో కల్పించే వసతులు,విద్యా ప్రమాణాలు, క్రీడలు తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ పి.నాగమణి, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్యామల రావు,దుర్గం రవి, భూపాల్ , బుచ్చి రెడ్డి,అఫ్సర్, వి. రాజేందర్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అకారణంగా నా గుడిసెపై దాడి చేసి ధ్వంసం చేశారు.

### న్యాయం చేయండి....

### బాధితురాలు వేడుకోలుఅమ్మింది మీరే ధ్వంసం చేస్నేది మీరేనా..

### ఆమె వెంట మేమున్నాం.

### డి హేచ్చు పి ఎస్..నిమ్మల మనోహర్...

### విహెచ్ పీఎస్.వెంకన్న మాది

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో బాధితురాలు బొల్లె పోగు లలిత భర్త సత్యనారాయణ మాట్లాడుతూ గత 35 సంవత్సరాల క్రితం సూరవరం బుచ్చిరెడ్డి దగ్గర కొనుగోలు చెయ్యగా నివేశ స్థలములో వేసుకున్న గుడిసెను వారి కుటుంబ సభ్యులు ధ్వంసం చెయ్యగా వారినివెంటనే అరెస్టు చేసి న్యాయం చేయాలని బాధితురాలు లలిత డిమాండ్ చేసినారు ఈ సందర్భంగా డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు నిమ్మల మనోహర్ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు వెంకన్న మాదిగ మాట్లాడారు వారికి న్యాయం చేసేంతవరకు వారి వెంట మేమున్నామని దళిత సంఘాల నాయకులు నిమ్మల మనోహర్ సాతూరి వెంకన్న మాదిగ తోపాటు . ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు బుద్దిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా. నాయకులు కామెర. లక్ష్మణ్ డిహెచ్పిపి ఎస్ నాయకులు శనిగరం రాజకుమార్ పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు గడ్డం రఘు. భవన నిర్మాణ జిల్లా నాయకులు రేణుకుంట్ల సాంబయ్య.ఎర్ర ప్రకాష్ అంబల శ్రీకాంత్ కర్రె రవి తదితర దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు



## నిజాయితీ వార్తలకు నిలువుటద్దం వార్త

### హనుమకొండ ఏసిపి కొత్త దేవేందర్ రెడ్డి

*వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త*

ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలో పనిచేస్తూ నిజాయితీ వార్తలకు నిలువుటద్దంగా వార్త దినపత్రిక ఉంటుందని హనుమకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం



హనుమకొండ ఏసీబీ కార్యాలయంలో వార్త దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీయడంలో వార్తాపత్రికలు ముందుండాలని నిజాయితీ వార్తలు రాస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో మాకు కూడా ఉపయోగపడేలా మీడియా పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్త హనుమకొండ బ్యూరో చెరుకు వేణు ప్రసాద్, వరంగల్ ప్రతినిధి టీవీ రాజు గౌడ్, వార్త దినపత్రిక రిపోర్టర్లు ఎం.ఎస్.రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు

## అంగరంగ వైభోగంగా...... వీరభద్ర కళ్యాణ మహోత్సవం

### పట్టువస్త్రాలు ఆలయ ఈవో

*భీమదేవరపల్లి జనవరి 10 ప్రభాతవార్త:*

వీరభద్రుని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా అర్చకులు వేద పండితులు నిర్వహించారు. శుక్రవారం రోజున ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా ఆలయ ఈవో కిషన్ రావు పట్టు వస్త్రాలు శ్రీ భద్రకాళివీరభద్ర స్వామివార్లకు సమర్పించారు. అర్చకులు వేద పండితులు కళ్యాణ మహోత్సవాలు పురస్కరించుకుని ఉదయముగణపతి పూజ , శైవ శుద్ధి, పుణ్యాహ వచనము, పంచగవ్య పాశన,అంకురార్పణ, అక్కడ దీపారాధన దీక్షాధారణ బేరి పూజ నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ప్రప్రదంగా ఆకాశమార్గంలో చరించు సర్వ దేవతామూర్తులను ఆలయ ధ్వజస్తంభమునకు నందీశ్వర్ ఏర్పాటు చేసి వారికి ప్రీతికరమైన వివిధ కాలములతో ఆహ్వానించి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లోక కళ్యాణ అర్థం భద్రకాళి వీరభద్ర స్వామి అమ్మవార్లకు ఉత్సవమూర్తులకు విశేషంగా అలంకరించి మేళతాళాల మధ్య కళ్యాణ మండపమునకు సమస్త భక్తుల మధ్య తోడుకొని వచ్చి సర్వాంగసుందరంగా అలంకరించబడిన ఆలయ కళ్యాణ మండపంలో తరలిన ఆగమ పండితుల చేత కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. సీఐ పులి రమేష్ స్థానిక ఎస్సై సాయి బాబు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వేద పండితులు అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు






## శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యములో. బిజెపి పార్టీ సంబరాలు...

### హాజరైన బిజెపి ప్రముఖులు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యములో మండల బిజెపి పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కేకులు కట్ చేసి టపాసులతో



సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపిపార్టీ మూడుసార్లు అధికారంలో ఉండగా ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్రాలకు అందించిందని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా అన్నారు అధ్యక్షత పదవికి సహకరించిన బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా రుణపడి ఉంటానని అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ అన్నగారికి రావు పద్మ గారికి రుణ పడి ఉండి సీనియర్ కార్యకర్తలు ఆలోచన మేరకు నడుచుకొని బిజెపి పార్టీని మండలంలో అభివృద్ధిలోకి తీసుకొస్తానని మీడియా ద్వారా ప్రజలకు కార్యకర్తలకు వివరించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు కుడితాడి రాజు మాజీ సర్పంచ్ శ్యామల సురేష్ రెడ్డి ఏల్కతుర్తి మాజీ సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి మాజీ బిజెపి మండల అధ్యక్షులు. వెంకటేష్ యాదవ్ శ్యామ్ కసరబోయిన దయాకర్ తోపాటు తాజా మాజీ సర్పంచులు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు. పాల్గొన్నారు.

## మండల స్థాయి ముగ్గుల పోటీలు

*భీమదేవరపల్లి జనవరి 10 ప్రభాతవార్త:*

మండల స్థాయి ముగ్గుల పోటీలు మహిళలు పాల్గొన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో రిఫరీల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలో ప్రతి గ్రామానికి చెందిన ఐదుగురు విజేతలు 45 మంది గ్రామస్థాయి విజేతలు పాల్గొనగా ఆరుగురు మహిళా విజేతలుగా గెలుపొంది. ఈ పోటీలో ప్రథమ బహుమతి ముస్తాపూర్ గ్రామానికి చెందిన చిర ప్రశాంతి ద్వితీయ బహుమతి మాణిక్య పూర్ గ్రామానికి చెందిన ఒక నవ్య తృతీయ బహుమతి మాణిక్య పూర్ గ్రామానికి చెందిన ఉగ్గేనవ్య ఆరుగురు విజేతలు హుస్నాబాద్ నియోజకవర్గం పాల్గొంటారని రిఫరీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూపర్డెంట్ అనురాధ ఏఈఓ పద్మ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సుధారాణి ఎమ్మెస్ అధ్యక్షురాలు రజిత కార్యదర్శి శోభ అంగన్వాడి సూపర్వైజర్స్ అనిత సునీత ఏపిఎం దేవానంద్ డాడీ నేతలుగా ఉండి విజేతలు ప్రకటించారు



# ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ముక్కోటిఏకాదశి

**చిల్పూర్, జనవరి 10 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో అత్యంత వైభవంగా ఉత్తర ద్వార దర్శనము అర్చకుల వేదమంత్రోచ్చరణలమధ్య ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు కూష్మాండ




బలితో ఉత్తర ద్వారమనకు ప్రత్యేకపూజలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్ మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్‌రెడ్డి దంపతులు డీపీఓ స్వరూపరాణి, డిఎంహెచ్ఓ సురేందర్‌కుమార్, ఏసీపీ భీమ్ శర్మ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ నవీన్‌కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ గ్రామాలనుండి పట్టణాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలిసభ్యులు జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది, దాతలు మాచర్ల సత్యనారాయణ, స్వరూపారాణి, చిందంశ్రీనివాస్ చిత్రరేఖ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

– చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామిని మండల ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్, మండలం ప్రజలు కుటుంబ సభ్యులు మెట్ల మార్గం ద్వారా వెళ్లి ప్రత్యేకంగా ఉత్తరద్వారం ద్వారా దైవదర్శనం చేసుకున్నరు. ఈసందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీలు

## - అనుమతిలేకుండా నిర్వహిస్తున్న మై ల్యాబ్ సీజ్

**జనగామ టౌన్, జనవరి 10 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలో డీఎంహెచ్ఓ డా.కె.మల్లికార్జున్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో పట్టణంలోని పలు ఆస్పత్రులు, ల్యాబ్‌లు వాటి నిర్వహణపై తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా మై ల్యాబ్స్ డయాగ్నస్టిక్ సర్వీస్ పేరిట జిల్లా కేంద్రంలోని హైదరాబాద్‌రోడ్ లో నిర్వహిస్తున్న ల్యాబ్‌ను తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా గతకొంత కాలముగా నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించి, సుమారు 100రకాల పరీక్షలు కొరకు రక్తపరీక్షలు, స్కానింగ్, ఈసీజీ, ఎక్స్‌రే తదితర పరీక్షల కొరకై బోర్డులు పెట్టిన విధానాన్ని పరిశీలించి, చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న ల్యాబ్‌ను సీజ్ చేశారు. ఇప్పటికైనా అనుమతిలేని సెంటర్లు ఏవైనా ఉంటే మూసివేయడం జరుగుతుందని, తప్పనిసరిగా అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే సేవలు అందించాలని ఆయన ఈసందర్భంగా సూచించారు. జిల్లాలోని ఏవైనా డెంటల్ క్లినిక్‌లు, ఆసుపత్రులు, పాలీక్లినిక్ లు, ఫిజియోతెరఫి సెంటర్‌లు, లాబరేటరీలు, మొదలైన వైద్యసేవలు అందిస్తున్న ఎలాంటి ఎస్టాబ్లిష్మెంట్స్ అయినా గాని క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు 2010 ప్రకారం ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టంచేశారు. అలాగే ఆసుపత్రుల్లో వైద్యసేవలు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు 2010 ప్రకారం నడుచుకోవాలని, లేనట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎంహెచ్ఓ హెచ్చరించారు.






# జిల్లాకేంద్రంలో పోలీసుల ముమ్మర తనిఖీలు

**జనగామ, జనవరి 10 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. శుక్రవారం ఏఎస్పీ పండరీచేతన్ నితిన్ ఆధ్వర్యంలో సంక్రాంతి, రిపబ్లిక్ డే



సందర్భంగా జనగామ ఆర్‌టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, బతుకమ్మ కుంటతో పాటు జనసంచారం ఉన్న ప్రదేశాలలో డాగ్‌స్క్వాడ్, బాంబుస్క్వాడ్‌లతో అర్బన్‌పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ఏఎస్పీ పండరీచేతన్ నితిన్ మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలియచేశారు. ఎవరైనా అనుమానితుల కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ వంద ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పోలీసులను కోరారు. విస్తృత తనిఖీల్లో సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐలు రాజేశ్‌కుమార్, భరత్, రాజన్‌బాబు, ఏఎస్ఐ సాంబిరెడ్డి, బాంబుస్క్వాడ్, డాగ్‌స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గామాత గుడిస్థలాన్ని కాపాడాలని రాస్తారోకో.. ధర్నా

**బచ్చన్నపేట, జనవరి 10 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట దుర్గామాత గుడిస్థలాన్ని కాపాడాలని బచ్చన్నపేట గ్రామస్తులు ప్రధాన చౌరస్తాలో రాస్తారోకో చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట గ్రామస్తులు మాట్లాడుతూ మండలకేంద్రంలోని బచ్చన్నపేట గ్రామపంచాయతీ ఎదురుగా దుర్గామాత గుడిస్థలం మూడుఎకరాలు కొందరు కావాలని కబ్జా చేయాలని చూస్తున్నారని, దానికి



15రోజుల క్రితం గ్రామస్తులకు ఎలాంటి సూచనలు లేకుండా ఏడితో సర్వే చేయించి రిపోర్టు తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న అధికారులను కలిసి వారికి పట్టా చేయాలని అర్జీ పెట్టినట్లు తెలిసింది అని గ్రామస్తులు అన్నారు. గ్రామస్తులకు ఎలాంటి సమాచారం లేకుండా సర్వేచేయడం ఏమిటో అర్థంకావడంలేదని, ఏడి కబ్జాదారులతో కుమ్మక్కై తప్పుడు రిపోర్ట్ ఇచ్చారని వారు ఆరోపించారు. గతంలోనే దుర్గామాత గుడికి సంబంధించిన స్థలం గ్రామపంచాయతీ పేరుమీద నమోదు అయ్యిందని కానీ కబ్జాదారులు అధికారులు తప్పుదోవ పట్టిస్తూ స్థలాన్ని కబ్జాచేయడానికి చూస్తున్నారన్నారు. ఏడి, ఆర్ఐ పై కలెక్టర్కు ఫిర్యాదు చేశామని వారు ఈసందర్భంగా తెలిపారు. దుర్గామాత గుడి స్థలాన్ని బచ్చన్నపేట గ్రామపంచాయతీకి చెందిందని గ్రామస్తులు తెలిపారు. ధర్నా కార్యక్రమంలో పులిగిల్ల పూర్ణచందర్, నల్లగోనిబాలకిషన్ గౌడ్, వడ్డేపల్లి మల్లారెడ్డి, మహాత్మాచారి, జిల్లా సందీప్, రమేష్, గోలి బుచ్చిరాజు, గుర్రపు బాలరాజు, కర్రె నరేష్, మల్యాల అఖిల్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజాను విక్రయిస్తే చర్యలు తప్పవు

## -ఎస్ఐ ఎస్‌కె.హమీద్

**బచ్చన్నపేట, జనవరి 10 ప్రభాతవార్త :**
ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా దారం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బచ్చన్నపేట ఎస్సై ఎస్‌కే హమీద్ హెచ్చరించారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో చైనా మంజా దారాల విక్రయాలపై ప్రత్యేకదృష్టి సారించినట్లు, ఈ మంజా దారంతో పక్షులకు మనుషులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ



దారాలు పక్షులకు పర్యావరణానికి మనుషులకు హాని చేస్తాయని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధం చేయడం జరిగిందన్నారు. ఇటువంటి చైనా మాంజా దారాన్ని విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**రఘునాథపల్లి, జనవరి 10 ప్రభాతవార్త :**
లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వారి ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ స్టడీమెటీరియల్ పంపిణీ క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ అధ్యక్షతన




ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ మర్కాలా యాదిరెడ్డి, జోనల్ చైర్మన్ లయన్ కూరెల్లి ఉపేందర్‌లు హాజరయ్యారు. లయన్ హరిశంకర్‌రెడ్డి సహకారంతో రఘునాథపల్లి ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న పదవతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కరీంకొండ ప్రదీప్, పూర్వపు అధ్యక్షులు పండి శంకర్ రెడ్డి, మంచోజు లక్ష్మీనారాయణ, కరుణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**బచ్చన్నపేట, జనవరి 10 ప్రభాతవార్త :**
తెలంగాణరాష్ట్ర కారోబర్ అండ్ పంచాయతీసిబ్బంది అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎంపీడీవో మల్లికార్జున్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అదేవిధంగా తహసిల్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో క్యాలెండర్లు అందించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కాళ్ల ప్రభాకర్, జిల్లా ఇంచార్జ్ తెలుకంటి మురళి, జిల్లానాయకులు కొమురెల్లి శ్రీనివాస్, గొల్లపల్లిబాబు గౌడ్, ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు పంకజ, కృష్ణకుమారి, నితిన్. పంచాయతీ కార్యదర్శులు దేవిప్రసాద్, వెంకటాచారి, మోకుకవిత, భరత్‌కుమార్, చక్రధర, ప్రవల్లిక, సురేష్, రాజిరెడ్డి భానుచందర్, మండలనాయకులు కొండా లలిత, ముక్క నాగయ్య. దయాకర్, కిష్టయ్య, గోపాల్, పాల్గొన్నారు. అదేవిధంగా తహసిల్ కార్యాలయంలో డీటీ ఫణికిషోర్ ఆర్ఐ శ్రీనివాస్. సీనియర్ అసిస్టెంట్ యాకన్న. కాంగ్రెస్ నాయకులు రమేష్. తదితరులు పాల్గొన్నారు.



# సకల రంగాల్లో బీసీల వాటా దక్కాల్సిందే

*నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త*

ప్రభుత్వ, ప్రైవేటుతో పాటు సకల రంగాలలో బీసీల వాట బీసీలకు దక్కాల్సిందే అని బీసీల హక్కుల సాధన పోరాట సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీసీల హక్కుల సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశం రంగాపురం మాజీ సర్పంచ్ చీకటి ప్రకాష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కాకుండా ముఖ్యమంత్రి




రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన కుల గణన ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. అలా జరుగనట్లయితే బీసీల కుల గణనకు విశ్వాసనీయత ఉండదన్నారు. రాభోయే రోజుల్లో చట్టసభల్లో విద్యా ఉద్యోగాల్లోనూ బడ్జెట్‌లో బీసీల వాట బీసీలకు చెందాల్సిందే అన్నారు. సంబంధిత బీసీల హక్కుల సాధన సమితి నిర్మాణ బాధ్యతలు జిల్లా గౌరవ అధ్యక్షులు గోవర్ధనచారి మాట్లాడుతూ బీసీలకు రాజకీయ ప్రాధాన్యత ద్వారానే హక్కులు సాధించబడుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడానికి బలమైన బీసీ ఉద్యమం నిర్మాంచాల్సి అవసరం ఉందన్నారు. బీసీల ఐక్యతే ఎజెండాగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాండవుల రాంబాబు, మామిండ్ల మోహన్‌రెడ్డి, వైనాల వీరస్వామి, తిరుపతిలు మాట్లాడుతూ ఉచిత పథకాలు పక్కనపెట్టి ఉచిత విద్య, వైద్యం అందించడంతో పాటు ఉపాధి కల్పన ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటిని ఏర్పాటు చేశారు. మండల కన్వీనర్‌గా చీకటి ప్రకాష్, వైనాల వీరస్వామి, బోగ వీరభద్రయ్య, ఓదెల రవి, కడియాల మనోహర్, వీరమల్లు, రాంబాబు, అశోక్, రాజుగౌడ్, తిరుపతి పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పండుగ

*నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త*

రైతులు, వ్యవసాయ కూలీలు, వ్యవసాయ కార్మికులు సబ్బండ వర్గాల ప్రజలు కులాలకు అతీతంగా సంతోషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి



పండుగ అని మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మినీ సంక్రాంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని బాలబాలికలు వేసిన రంగవల్లులు(ముగ్గులు) పలువురిని ఆకర్షించాయి. సంక్రాంతి పండుగే కాదు సైన్స్‌కు పునాది అని నిరూపించే విధంగా విద్యార్థులు వేసిన రంగవల్లులకు పలువురు ప్రశంసించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది గడ్డం శోభారాణి, గటిక రాంబాబు, పురం భద్రీనాద్, కందుల గోవర్ధన్, మౌనిక, ఎంఆర్‌సి సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

*ఖానాపురం, జనవరి 10, ప్రభాతవార్త*

అప్పుల బాదతో గడ్డిమందు తాగి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం అమ్మ అశోక్(41) ఉదయం పొలం వద్దకు వెళ్లి వస్తానని ఇంటికి రాకపోవడంతో అతని భార్య అరుణ పొలం వద్దకు వెళ్లి చూడగా నోట్లో నుంచి నురుగు రావడంతో హుటాహుటిన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి మార్గమధ్యలోనే చనిపోయాడని తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు పేర్కొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా శేఖర్

*చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా మండలంలోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన దామెరుప్పుల శేఖర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ



సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బిజెపి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వేముల నరేందర్‌రావు ఆధ్వర్యంలో ఎన్నిక చేపట్టారు. కాగా శేఖర్ మొదటి నుండి బిజెపిలోనే ఉంటూ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామస్థాయి నుండి గతంలో ఒక్కసారి మండల కన్వీనర్‌గా పనిచేసి పార్టీ పటిష్టతకు తమవంతు కృషి చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి పాటుపడుతామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ ఆదేశాలను పాటిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. కాగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా స్థాయి పార్టీ బాధ్యులకు అలాగే మండల బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు శక్తి కేంద్రం ఇంచార్జిలకు కృతజ్ఞతలు తెలిపారు.

**-నూతన అధ్యక్షుడికి సన్మానం....**

కాగా మండల పార్టీ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన శేఖర్‌ను మండలంలోని పలు గ్రామాలకు చెందిన బూత్ అధ్యక్షులు కార్యకర్తలు, యువకులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

*చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పర్వదినాన్ని పురస్కరించుకొని



ముందస్తుగా పాఠశాలలో రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. అలాగే విద్యార్థులతో కలిసి గాలిపటాలు ఎగుర వేశారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థినీలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం తేజావత్ జయ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, సిహెచ్ మాధవి, సతీష్‌కుమార్, రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ జాహిద్, క్రాఫ్ట్ టీచర్ ఇందిరా పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి వెంకటేష్ తల్లి వెంకటమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విద్యార్థి తల్లి మృతి పట్ల ఉపాధ్యాయులు విచారం వ్యక్తం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో తమవంతు సహాయంగా బాధిత విద్యార్థికి రూపాయలు 5వేలు అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ, కృష్ణమూర్తి, హరీష్, మధుబాబు, షాహీదా, బిక్షపతి, నర్సింహరాములు తదితరులు ఉన్నారు.







**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

# ప్రభుత్వ పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ

*నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలోని పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల క్యాలెండర్‌ను నల్లబెల్లి ఎంపిడివో ఆవిష్కరించారు.



అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్నకంటి రామ్మూర్తి అధ్యక్షత జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడివో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడంతో పాటు బలోపేతం చేయడం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల బాధ్యతని ఆయన సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని సౌకర్యాలతో అనుభవం, అర్హత, అంఖితభావం గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తారని దీనిని గమణించి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, ఉపాధ్యాయ సిబ్బంది, ఉడుత రాజేందర్, కూనమల్ల రాజన్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు విష్ణు, సుధాకర్, గ్రామస్తులు, ఆసం చంద్రమౌళి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగుల హరివిల్లులను తలపిస్తున్న పాఠశాలలు

*నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త*

సంక్రాంతి పర్వదినం సందర్భంగా పలు పాఠశాల నిర్వాహకులు ముగ్గుల పోటీలను నిర్వహించగా రంగుల హరివిల్లును తలపిస్తున్నాయి. మండలంలోని గురిజాల ఎంపిపిఎస్ పాఠశాలలో చిన్నారుల రంగవల్లు పోటీలు కన్నుల పండుగగా కొనసాగగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ.అర్పిత మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాలలోని తెలుగు ప్రజలు తమ ఆరు కాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి వచ్చే శుభ సందర్భంలో జరుపుకునే సంక్రాంతి పండుగ రంగవల్లును తమ ఇంటి ముందు అలంకరించుకునే సాంప్రదాయమే ఈ రంగవల్లులని వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, ఎమిఎ సాదత్, ఎ.చంద్రకళ, ఎం.నాగరాణి, ఎండి. రాయబోస్, వి.రవికుమార్, బి.రవీందర్, బి.రమేష్, ఎం.రాజేష్, సిహెచ్ సంతోష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమౌళి, కనుకస్వామి, సురేష్, స్రవంతి, రజిని, విజయరాణి, రమ, శ్రీజ, ప్రియాంక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**నర్సంపేటలో...**

మండలంలోని కమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం రంగురంగుల ముగ్గులు వేశారు. నేటి నుంచి సంక్రాంతి సెలవులు ఉన్నందున ముందస్తుగా పాఠాలలో ముగ్గులు వేశారు. పల్లె వాతావరణం మరిపించే విధంగా ముగ్గుల రూపంలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎస్‌కే.సర్దార్, ఉపాధ్యాయులు కవిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## నవీన్ రావు ఎంపిక పట్ల బిజెపి శ్రేణుల హర్షం

### మండల కేంద్రంలో ర్యాలీ బాణాసంచా కాల్చి వేడుకలు

*గణపురం జనవరి 10 ప్రభాతవార్త*



మండల బిజెపి అధ్యక్షులుగా ఊర నవీన్ రావు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి శ్రేణులు శుక్రవారం గణపురం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి , జిల్లా సభ్యత్వ కన్వినర్ జన్నే మొగిలి పాల్గొని నూతనంగా ఎన్నికైన నవీన్ రావు ను ఘనంగా సన్మానించారు. అనంతరం బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పాపిరెడ్డి, దామోదర్ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిశెట్టి పున్నమ్ చందర్ మండల బూత్ అధ్యక్షులు రాజశేఖర్, హరిలాల్,మొగిలి, నరేందర్, రమేష్, నరేష్, భారతమ్మ, సాయి, జశ్వంత్, వంశీ కార్యకర్తలు కృష్ణ రెడ్డి, రాజశేఖర్,అరుణ, భార్గవ్, శివ, సంపత్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాపాక ఆలయంలో మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి ప్రత్యేక పూజలు

*చిట్యాల, జనవరి 10 ప్రభాతవార్త:*



మండలంలోని నైన్ పాక గ్రామంలో ఉన్న శ్రీ సర్వతోభద్ర నా పాక ఆలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న మాజీ ఎమ్మెల్యే కు పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టెకోళ్ల రాజు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ బీరవోలు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ తొట్ల లక్ష్మీ ఐలయ్య, నాయకులు నందికొండ రాఘవరెడ్డి, కసుపాక సమ్మయ్య, నక్కరాజు, నూకరాజు, మండ గోపి, ప్రభాకర్, పాకాల రమేష్, దొంతుల రాజేందర్, గుండు నరేష్, కైరిక రాజు, కరుణాజీ, చందు, చిన్నాల వెంకన్న, ఏలేటి రాజు, తాటి పెల్లి శ్రీనివాస్, తిరుపతి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

*గణపురం జనవరి 10 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామి గౌడ్ ల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా చిన్నారులు పాఠశాల ప్రాంగణంలో వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఖ్, దేవేందర్, సత్యనారాయణ, సదానందం, పీడీ సరత, కే కుమారస్వామి జి దేవేంద్ర కే జలందర్ ఎం శ్రీధర్ జి స్వర్ణలత డి చంద్రమోళి సుస్మిత లు పాల్గొన్నారు.

## యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

*చిట్యాల, జనవరి 10 ప్రభాతవార్త :*



తెలంగాణ మెడికల్, హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ 2025 క్యాలెండర్ ను సివిల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ కార్యదర్శి కటుకూరి నరేందర్, ప్రధాన కార్యదర్శి అంకం కిషోర్, నర్సింగ్ సూపర్డెంట్ , హెడ్ నర్స్ సరోజన, దేవిక, విజయ కుమారి, యూనియన్ నాయకులు రాజేష్, రమణ, రఘు, మహేందర్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

*కాళేశ్వరం, జనవరి 10, ప్రభాతవార్త*

మహాదేవపూర్, కాళేశ్వరం, పెద్దంపేట, సూరారం సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకి నేడు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని మహాదేవపూర్ విద్యుత్ అధికారులు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ మెంటనేన్స్ చేయడం జరుగుతుందని దీనికై ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు.

## వేయి గొంతులు, లక్ష డప్పుల బహిరంగ సభను విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ నేతల పిలుపు

*గణపురం జనవరి 10 ప్రభాతవార్త*



ఫిబ్రవరి 7న జరిగే వేయి గొంతులు లక్ష డప్పుల బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట తప్పినందుకు మాదిగల సత్తా చాటుకోవడానికి లక్ష డబ్బులు వెయ్యి గొంతుక ల బహిరంగ సభ ఫిబ్రవరి 7న బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నేతలు ఈ సందర్భంగా అన్నారు. డప్పు కళాకారుల రథయాత్ర గణపురం మండలానికి చేరుకోగా గణపురం మండలం ఇన్చార్జి బొల్లి బాబు ఘనంగా స్వాగతం పలికారు అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ భూపాల్ పల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమోళి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల జిల్లా అధ్యక్షులు ఓనపాకల కుమార్ పులిపాక ప్రతాప్ బిజెపి నాయకులు మంద మహేష్ కట్ల శంకరయ్య సొన్నాయిల వెంకటేష్ తిక్క రవి కోయిల కార్తీక్ చిలువేరు ఉదయాకర్ మోరే ప్రేమ సాగర్ కుక్కముడి కుమార్ దుప్పటి అంజి ఆలూరు మిన్ను లు పాల్గొన్నారు.

## ప్రొబెల్ మోడల్ పాఠశాలలో ఘనంగా విద్యార్థుల సంక్రాంతి వేడుకలు

*గణపురం జనవరి 10 ప్రభాతవార్త*

గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ముగ్గుల పోటీలు, పతంగుల ఎగురవేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థినిలు వివిధ రకాల ముగ్గులను పాఠశాల ప్రాంగణంలో వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ముగ్గులతో నిండిపోయింది. ముగ్గుల పోటీలో పతంగుల ఎగరవేతలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్, కరస్పాండెంట్ పబ్బ శంకర్ గౌడ్, డైరెక్టర్లు ల్యాదల్ల యాదగిరి గౌడ్ సుంకరి జగన్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## సింగరేణి జిఎంకు వినతి పత్రం

*కోల్‌బెల్ట్, జనవరి 10, ప్రభాతవార్త*



సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక ఉపాధ్యక్షులు ఎన్.వి.రావు ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. భూపాలపల్లి ఏరియా ఎండగి క్వార్టర్స్ వద్ద సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న క్రీడా మైదానంకు మహాత్మ జ్యోతిరావు పూలే క్రీడా మైదానంగా ఇవ్వడం జరిగింది. భారత దేశ ఆధునిక యుగ వైతాళికుడు, దేవ పప్రథమ సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే అని, 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించడం జరిగిందన్నారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అనిచివేతలకు, వివక్షతకు గురైన బడుగు బలహీన వర్గాల ఆత్మ స్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కోసం కృషిచేసిన మహానీయుడు జ్యోతిరావుపూలే అని కొనియాడారు. భూపాలపల్లి పట్టణంలోని ఎండి క్వార్టర్స్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న క్రీడా మైదానంకు మహాత్మ జ్యోతిరావు పూలే పేరు నామకరణం చేయడంవలన మీరు గొప్ప మహానీయూడుకు ఇచ్చే అత్యున్నత గౌరవమని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఎరి క్వార్టర్స్ క్రీడా మైదానంకు మహాత్మా జ్యోతిరావు పూలే క్రీడా మైదానంగా నామకరణం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ లైజర్ ఆఫీసర్ శ్రీ చంద్రశేఖర్, బ్రాంచ్ కార్యదర్శి సంజీవ్‌రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిపియుఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బిట్ల రాజా రవితేజ గారి ఆధ్వర్యంలో బంగ్లాస్ ఏరియా సింగరేణి ఇల్లందు క్లబ్ మంజూర్ నగర్‌లో పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి, ఏఎస్‌పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి, ములుగు ఎక్సైజ్ అధికారి వేముల శ్రీనివాస్, జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డా.కోడూరి నవీన్ కుమార్, ప్రొఫెసర్ మెడికల్ కాలేజీ డా.బేతి కవిత, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పిట్ట సత్యనారాయణ, సింగరేణి డీజీఎం బూర్ల కృష్ణప్రసాద్, సింగరేణి కోటపైఎస్ ఈ.శ్రీనివాస్, వీరేశం, ఇతర అధికారులు ఆడేపు వేణుగోపాల్, ఇందిరా, రాజ్‌కుమార్, లక్ష్మన్, మధు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా కోశాధికారి వంగ కుమారస్వామి, కుసుమ సుధాకర్, తుల శ్రీనివాస్, చిందం దయాకర్, శకుంతల దేవి, రాజు, వినోద్ కుమార్, విశ్వనాథం, పెరాల రవి, కిరణ్ కుమార్, కొలిపాక ప్రసాద్, రాణా ప్రతాప్, వెంకటేశ్వర్లు, సురేష్, సంతోష్ కుమార్, కోటేశ్వర్, నరేష్, కళ్యాణి, భావన, ఋషి, రాచర్ల వసుమతి, తదితరులు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఎస్సైగా తమాషా రెడ్డి

*కాళేశ్వరం, జనవరి 10, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్సైగా తమాషా రెడ్డిని నియామకమయ్యారు. కాళేశ్వరం ఎస్సైగా పనిచేస్తున్న ఎస్సై చక్రపాణి మహాదేవపూర్ ఎస్సైగా బదిలీ కాగా ఆయన స్థానంలో పలిమెల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తమాషా రెడ్డిని కాళేశ్వరం ఎస్సైగా బదిలీ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రానున్న సరస్వతి పుష్కరాల నేపథ్యంలో కాళేశ్వరంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకుగాను కాళేశ్వరం ఎస్సైగా తమాషా రెడ్డిని నియమించినట్లు సమాచారం.

# జిల్లాలో సాధారణ ప్రసవాలు పెంచాలి

**-డియంహెచ్‌వో మురళీధర్**

మహబూబాబాద్,జనవరి10,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో సాధారణ ప్రసవాలు పెంచాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావుతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ జిల్లాలో సిజెరియన్ ప్రసవాల శాతాన్ని తగ్గించి సాధారణ ప్రసవాలపై మొగ్గుచూపాలన్నారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లలో ప్రసవాలు పెంచాలని,




ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సాధారణ ప్రసవాలు చేయాలన్నారు. డివిజన్ల వారిగా హెల్త్ స్టాఫ్‌కి అవేర్నెస్ కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్రాములు, ఆర్‌ఎంవో డాక్టర్ జగదీశ్వర్, మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, ప్రొగ్రామ్ ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్‌యూనిట్ ఆఫీసర్‌లు రామకృష్ణ, వడ్డెబోయిన శ్రీనివాస్, డిడియం సౌమిత్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,జనవరి10,ప్రభాతవార్త:



సమాజంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటేనే సమాజా అభివృద్ధికి దోహదపడుతుందని, హెల్త్ క్యాంపులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గంధంపల్లిలో జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్‌క్యాంపు వారు ప్రారంభించారు. మైత్రి మల్టీస్పెషాలిటి వైద్యులు బాలునాయక్, హేమంత్, ఫయాజ్, ప్రతిప్‌రెడ్డిల ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు నిర్వహించగా ప్రజలు ఆరోగ్య పరీక్షల చేయించుకున్నారు. ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం గంధంపల్లి గ్రామానికి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బి.విజయ, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటపతి, నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రయ్య, రాంబాబు, సురేష్, అన్నపూర్ణ, హెల్త్ క్యాంపు ల్యాబ్ టెక్నిషియన్‌లు నవదీప్, సాయి, స్టాఫ్ నర్సులు కృష్ణవేణి, సంధ్య, నరేష్, అఖిల, నరేష్, కరీష్మా తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి స్కూల్‌లో రోడ్డుభద్రత మాసోత్సవాలు

మహబూబాబాద్,జనవరి10,ప్రభాతవార్త

రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మహబూబాబాద్‌లోని గీతాంజలి స్కూల్‌లో రోడ్డుభద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌లు ఎం.సాయిచరణ్, వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబందనలను పక్కగా పాటించాలన్నారు. జీబ్రాక్రాసింగ్‌లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ అనుసరించడం, వాహనాలను ఓవర్‌టేక్ చేయకుండా ఉండడం, రోడ్డు ప్రమాధాల నివారణకు పక్కగా పాటించాల్సిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, శీతాకాలంలో రోడ్డుపై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రతలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జనవరి 1 నుండి 31వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించేది లేదు

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,జనవరి10,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని మహబూబాబాద్ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం వార్త బయ్యారం ప్రతినిధితో ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలాజిపేట గ్రామంలో డ్వాక్రాకు సంబందించిన అక్రమాలు, తదితర అంశాలపై సంబందిత అధికారులు చర్యలు తీసుకుంటారని, తప్పు చేసిన వారిని ప్రజలు క్షమించరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సేవ చేసే పార్టీ అని నాయకులు, కార్యకర్తలు వర్గ వైరుద్యాలతో గ్రూపులుగా ఏర్పడి పార్టీలో అగాదాలను సృష్టించవద్దని హితవుపలికారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ ఒకే వర్గమని అది ప్రజల వర్గం అన్నారు. ఎవరికి వారు గ్రూపులుగా మారి ప్రెస్‌మీట్‌లు పెట్టి పత్రికల్లోకి ఎక్కవద్దన్నారు. రాబోయే స్థానిక, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరు కలసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కల్పించాలన్నారు. ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా పేరు పొందాలన్నారు.

## సిపిఎం పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి10,ప్రభాతవార్త:



సిపిఎం పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరుచాలని సిపిఎం వన్‌టౌన్ కార్యదర్శి రావుల రాజు, 30వ వార్డు బాధ్యులు చీపిరి యాకయ్యలు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటిలోని స్థానిక గుండ్లకుంట కాలనీలో సిపిఎం పార్టీ సభ్యత్వాలను రెన్యూవల్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1964లోసీపిఎం పార్టీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అణగారిన వర్గాల హక్కుల కోసం పొరాడుతూనె ఉందన్నారు. దేశంలోని అసంఘటిత కార్మికులను సంఘటితం చేయడం కోసం అనేక ఐక్య ఉద్యమాలు చేపట్టిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలను పెంచి ప్రజలపై బారం మోపుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టడంలో సిపిఎం అగ్రభాగాన ఉంటుందన్నారు. సిపిఎం చేస్తున్న ప్రజా పోరాటంలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, రాంబాబు, స్వరూప, మౌనిక, సైదమ్మ, శైలజ, సుజాత, చిన్న మౌనిక, రాజా, సుహాసిని, వీరభద్రం, ఉపేందర్, ఎలేంద్ర, శ్రీను, మహ్మద్, చంద్రకాంత్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## స్వయం కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మరిపెడ,జనవరి10,ప్రభాతవార్త:

యువతియువకులు స్వయంకృషితో వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా స్థిరపడాలని స్పెషల్ క్లాస్ సివిల్ కాంట్రాక్టర్ నారెడ్డి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గాలివారి గూడెంలో కిరాణ దుకాణాన్ని ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురికాకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందదానికి కృషిచేయాలన్నారు. అనవసర ఖర్చులు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురికావొద్దని సూచించారు. ఎడెల్లి మహేష్-మహితి, నారెడ్డి కవిత, శేఖర్‌రెడ్డి, రాంరెడ్డి, మహేశ్వరి, జ్యోతి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదినం వేడుకలు

**-కిటకిటలాడిన పలు ఆలయాలు**

**-ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు**

మహబూబాబాద్ టౌన్,జనవరి10,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు కుటంబ సమేతంగా తెల్లవారుజామునే తలంటు స్నానాలు ఆరచించి నూతన వస్త్రాలు ధరించి ఆలయాలకు చేరుకున్నారు. దీంతో ఆలయాలన్ని గోవిందనామస్మరణతో మారుమోగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆలయాలను విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నట్లైతే కష్ట,నష్టాలు పోయి సుఖాలు కలిగి అష్టఐశ్వర్యాలతో, పాడిపంటలతో తులతూగుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

## సీతరామచంద్రస్వామిని దర్శించుకున్న మానుకోట ఎంపి

మహబూబాబాద్,జనవరి10,ప్రభాతవార్త:



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహబూబాబాద్ ఎంపి పొరిక బలరాంనాయక్ భద్రాచలంలోని సీతారామచంద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాముల వారి ఆశీస్సులతో ప్రజలందరికి సంపద, సౌభాగ్యం లభించాలని, ప్రజలు అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వేడుకున్నట్లు తెలిపారు. వారి వెంట పార్టీ నాయకులు, ఉన్నారు.

## క్షయవ్యాది రహిత మండలంగా తీర్చిదిద్దాలి

**-డాక్టర్ గుగులోతు రవినాయక్**

మరిపెడ,జనవరి10,ప్రభాతవార్త:

మరిపెడ మండలాన్ని క్షయవ్యాది రహిత మండలంగా తీర్చిదిద్దాలని దీనికి ప్రజలు సహకరించాలని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవినాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో క్షయవ్యాది నిర్ధారణ కోసం రెండు వారాల నుండి దగ్గు, జ్వరం వస్తున్న 81మంది నుండి తెమడ శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాకేంద్రానికి వైద్య పరీక్షల నిమిత్తం తెమడ శాంపిల్స్‌ను పంపిస్తున్నామన్నారు. వ్యాది నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ఉచిత చికిత్సత పాటు 500పారితోషికం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 70మందికి క్షయవ్యాది మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. బిసిజి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్ అనిత, రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటిఆర్‌పై కక్షసాదింపుతోనే కేసులు

*చిన్నగూడూరు,జనవరి10,ప్రభాతవార్త*

రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్‌పై కక్షసాదింపుతోనే అక్రమ కేసులు పెడుతున్నారని చిన్నగూడూరు మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు బాదావత్ సురేష్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని చెప్పి 12వేలకు కుదించి రైతులను మోసం చేశారన్నారు. ఆరు గ్యారెంటీల అమలు చేయకుండా ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకు కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేగ్యతండా గ్రామశాఖ అధ్యక్షుడు చిరంజీవి, గుగులోతు రఘు, నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశికి పోటెత్తిన భక్తులు

*నర్సింహులపేట,జనవరి 10, ప్రభాతవార్త*



ముక్కోటి ఏకాదశిని పురష్కరించుకుని ఉత్తర ద్వారలో వెళ్ళి విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లారు ఝాము నుండి భక్తులు బారులు తీరారు. మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం,శ్రీయోగానంద లక్ష్మి నరసింహాస్వామి ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వారలో వెళ్ళి విష్ణుమూర్తిని దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లబిస్తుందని భక్తుల నమ్మకం మంగళ వాయిద్యాల మద్య స్వామి వారు భక్తులకు దర్శమిచ్చారు.కాగ పోటెత్తిన భక్తులను శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనందనాచార్యులు, రాంబాబ ఆచార్యులు,శ్రీలక్ష్మి నరసింహాస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ కుమారచార్యులు భక్తులకు తీర్ధప్రసాదాలు అందచేసి అశీర్వధించారు.

## యాసంగి పంటకు సాగునీరు విడుదల

*నెల్లికుదురు,జనవరి 10,ప్రభాతవార్త*



రైతుల పంటలకు సాగునీరు అందించేందుకుగాను ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువల ద్వార పంటలకు సాగునీరు అందిస్తున్నట్లు నీటిపారుదల ఏఈ వినయ్‌కుమార్ తెలిపారు.శుక్రవారం నెల్లికుదురు మండలానికి నీటిని అందించే ఎస్సారెస్పీ కాలువలకు సంగం మండలం తీగరాజుపల్లి వద్ద ఎస్సారెస్పి కాలువ ఓటి పాయింట్ వద్ద ఉన్న సమస్యను తొలగించి నీటిని మహాబాద్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీనాయక్‌తోపాటు పలువురు రైతులతో కలిసి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్ బాలాజీ నాయక్,సంతోష్,సురేష్,జానీతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువచేసిన ఇసుక సీజ్

*నర్సింహులపేట,జనవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 10ట్రిప్పుల ఇసుకను సీజ్‌చేసినట్లు తహశీల్దార్ నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..నిల్వ ఉంచిన ఇసుకను రక్షణ నిమిత్తం గ్రామపంచాయతీకి అప్పగించినట్లు తెలిపారు.అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 2ట్రాక్టర్లను సీజ్‌చేసి కార్యాలయంలో ఉంచినట్లు తెలిపారు. అక్రమ ఇసుకను తరలిస్తే కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## ఎర్రబెల్లిగూడెంలో కబడ్డీ,క్రికెట్ క్రీడోత్సవాలు

*నెల్లికుదురు,జనవరి 10,ప్రభాతవార్త*



సంక్రాంతి పండును పురష్కరించుకుని మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో ముగ్గులు,కబడ్డీ,క్యారెం,క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించగా,ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి చేతుల మీదుగా ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,ప్రోత్సహాక దాతలు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నగూడూరులో....**

చిన్నగూడురు ః మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల పాఠశాలల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకలు నిర్వహించారు. చిన్నారులకు బోగిపండ్లు పోశారు. విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దీంతో పాఠశాలల్లో ముందుగానే సంక్రాంతి శోభ సంతరించుకుంది.

## పార్టీకోసం సైనికుల్లా పనిచేయాలి

*నర్సింహులపేట,జనవరి 10, ప్రభాతవార్త*



పార్టీకోసం సైనికుల్లా పనిచేయాలని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ అన్నారు.శుక్రవారం మండలంలోని పెద్దనాగారం, ఆజ్మీరతండా,పెద్దనాగారం స్టేజీతోపాటు వివిధ గ్రామ పంచాయతీల్లో కాంగ్రేస్ పార్టీ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అయా గ్రామ కార్యకర్తల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రానున్న స్దానిక సంస్దల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో స్థానిక సంస్థల్లో గెలుపొందేలా శ్రమించాలని సూచించారు.తెలంగాణలో కాంగ్రేస్ ప్రభుత్వం సిఎం రేవంత్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజల్లోకి గడుపగడుపకు తీసుకెళ్ళాలన్నారు.పార్టీ వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటివారైన క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ కన్వీనర్ అలవాల శ్రీనివాసన,జిల్లా యూత్ నాయకులు చిర్ర సతీష్, మండల పార్టీ వర్కింగ్ అద్యక్షులు రామకృష్ణ,ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ సెల్ అద్యక్షులు మహాబూబ్‌ఖాన్,దస్రు నాయక్,గుండగాని వెంకన్న,గప్పుకాటి వెంకన్నలతోపాటు వివిధ గ్రామశాఖల అధ్యక్షులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరంకనకయ్య

*గార్ల, జనవరి10 ప్రభాతవార్త:*



ఇటివల అనారోగ్యంతో మృతిచెందిన మండల పరిధి శేరిపురం గ్రామానికి చెందిన కారం నవీన్ కుటుంబాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పరామర్శించారు. ఈసందర్బంగా గ్రామంలోని మృతుడి నివాసంలో కుటుంబాన్ని సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, మండల నాయకులతో కలిసి పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి, తమప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి డైరక్టర్ వెంకన్న, మండల నాయకులు చాంద్‌మల్, రమణ, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

*నెల్లికుదురు,జనవరి 10,ప్రభాతవార్త*



మండలంలోని ఆకేరువాగు శివారు పరివాహాక ప్రాంతం నుండి ఏలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని స్దానిక తహశీల్దార్ కోడిచింతల రాజు,ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.శుక్రవారం మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి శివారులోనుండి ఆకేరువాగులోగి దిగి ట్రాక్టర్ల ద్వార అక్రమ ఇసుక తరలిస్తున్న క్రమంలో ట్రాక్టర్లు ఆకేరువాగులోకి దిగకుండి నిరోదించడానికి దారికి అడ్డంగా జేసిబి సహాయంతో రెవిన్యు,పోలీసుల ఆధ్వర్యంలో కంధకాలను తవ్వించారు.ఈ కార్యక్రమంలో అర్ఐ పాష,సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతోపాటు అట,పాటల్లో రాణించాలి

*నెల్లికుదురు,జనవరి 10,ప్రభాతవార్త*



యువత చదువుతోపాటు ఆటలు,సాంస్కృతి కార్యక్రమాల్లో రాణించాలని స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు సూచించారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,కేయు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన క్రీడా ఉత్తవాల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపర్చి పలు బహుమతులు,ప్రశంశాపత్రాలు సాధించిన క్రమంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించిన అనంతరం విద్యార్ధులకు బహుమతులు,ప్రశంశా పత్రాలను అందచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, కవిరాజు, మహేందర్, నాగేశ్వర్‌రావు ,వెంకటేశ్వర్లు, యాకన్న, సతీష్‌బాబు, సుధాకర్, రామ్మూర్తి, సుభాష్, శ్రీనివాస్,గౌరీశంకర్,లక్ష్మన్,ప్రదీఫ్,సైదా తదితరులు పాల్గొన్నారు.

## వావిలాల పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

*నెల్లికుదురు,జనవరి 10,ప్రభాతవార్త*

మండలంలోని వావిలాల ప్రాథమికొన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురష్కరించుకుని విద్యార్ధినీలు రకరకాల రంగులతో ముగ్గులను వేసి,పతాంగులతో పాఠశాలలో సంక్రాంతి సంబురాలను నిర్వహించుకున్నట్లు పాఠశాల ఎచ్ఎం అడప కరుణాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు చంద్రశేఖర్, కస్నూల్‌పరా, సంతోష్,నవీన్,ప్రవీణ్ కుమారి,అంగన్‌వాడీ కార్యకర్త రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గూడూరులో వైకుంఠ ఏకాదశి వేడుకలు

*గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త*

మండలంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వైష్ణవాలయాలతో పాటు శివాలయాల్లో, హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరోజు వేకువ జాము నుండే భక్తులు ఆలయాలకు చేరుకొని తమ ఇష్ట దైవాలను దర్శించుకొని మొక్కుకున్నారు. పవిత్ర ధనుర్మాసంలో వచ్చే ఈ మార్గశిర శుక్ల ఏకాదశి రోజు విష్ణు నివాసమైన వైకుంఠం యొక్క ద్వారం తెరుచుకుంటుందని భక్తులు విశ్వసిస్తారు. ముక్కోటి దేవతలు కూడా ఆరోజు శ్రీమన్నారాయణుడిని దర్శించుకుంటారని అందుకే ఆరోజుకు అంత ప్రాముఖ్యత ఉంటుందని చెప్పుకుంటారు. ముక్కోటి ఏకాదశిగా కూడా పిలువబడే ఈ రోజున స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకుంటారు. అన్ని ఆలయాల్లో మాదిరిగానే గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనాన్ని కల్పించారు. ఉత్సవ మూర్తులైన దేవతా విగ్రహాలను దివ్యంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేసారు. స్థానిక సనాతన శివాలయంలో కూడా పార్వతీపరమేశ్వరుల విగ్రహాలను ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకొని శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మండలంలోని మదనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీగోదా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరులోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అర్చకులు వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



# ఆర్ఓబి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

## రైల్వే మంత్రిని కలిసిన హుసేన్‌నాయక్

*గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త*

శరవేగంగా విస్తరిస్తున్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రైల్వేశాఖకు చెందిన అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని, రైల్వేశాఖ ఆ దిశగా చర్యలు చేపట్టాలని మండలానికి చెందిన జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను శుక్రవారం ఆయన ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసారు. ఇప్పటికే మహబూబాబాద్‌లో ఉన్న ఆర్ఓబి సర్వర్ ట్రాఫిక్ డిస్ట్రిబ్యూషన్‌కు కారణమవుతున్నందున సిగ్నల్ కాలనీ సమీపంలో మంజూరైన కొత్త ఆర్ఓబి పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని కోరినట్లు హుసేన్‌నాయక్ తెలిపారు. మన్మథ తోట సమీపంలో రైల్వే ట్రాక్‌కు దిగువన ఇప్పటికే ఉన్న కల్వర్టును వెడల్పు చేయాలని, పట్టణంలోని జిల్లా లైబ్రరీ పక్కన రైల్వే స్టేషన్‌లోని రైల్వే ట్రాక్‌కు దిగువన ఉన్న కల్వర్టును కూడా వెడల్పు చేయాలని కూడా కోరడం జరిగిందని తెలిపారు. రైల్వే ట్రాక్‌కు, పక్కనే ఉన్న రహదారికి ఎలాంటి ఆటంకం కలగకుండా బంధం చెరువు అవుట్‌లెట్ రైల్వే ట్రాక్ వెంట తుఫాన్ నీటి కాలువను నిర్మించాలని, అదేవిధంగా మహబూబాబాద్, కేసముద్రం, నెక్కొండ రైల్వే స్టేషన్లలో ముఖ్యమైన రైళ్లు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. తమ వినతికి రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించినట్లు హుసేన్‌నాయక్ విలేకరులకు తెలిపారు.



# భవన నిర్మాణరంగ కార్మికుల సమావేశం

*గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త*

మండలానికి చెందిన భవన నిర్మాణ రంగ కార్మికుల సర్వసభ్య



సమావేశం మండలంలోని వట్టివాగు సమ్మక్క జాతర ప్రాంగణంలో శుక్ర వారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించిన తర్వాత సంఘ జిల్లాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండ ఉప్పలయ్య, తాడబోయిన శ్రీశైలం, మండలశాఖ అధ్యక్షుడు చెల్పూరి శ్రీశైలం, ఉపాధ్యక్షుడు ఎండి అంకూస్, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, కోటేశ్వర్‌రావు, కత్తి వెంకన్న, సాయిలు, జిల్లాలోని పలు మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రంగోలి విజేతలకు బహుమతులు

*గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల శివారు బేతంచర్ల పాఠశాలలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముందస్తు ముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ రంగరంగుల ముగ్గులు వేయడంలో విద్యార్థులు పోటీ పడ్డారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గ్రామ మహిళల ఆధ్వర్యంలో బహుమతులు అందజేసారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో పాటు కాంప్లెక్స్ సిఆర్పీ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసికోత్తేజాన్ని కలిగిస్తాయి

*గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త*

క్రీడలు యువతలో మానసికోల్లాసాన్ని ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని



గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు ఎం రమేష్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో అక్కడి యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి క్రీడోత్సవాలను శుక్రవారం వారు ప్రారంభించారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ క్రీడోత్సవాల్లో కబడ్డీ, వాలీబాల్, షటిల్ పోటీలను ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, శ్రీపాల్‌రెడ్డి, బోయినపల్లి సతీష్‌రావు, యూత్‌క్లబ్ ప్రతినిధులు, కొల్లాపురంవాసులు పాల్గొన్నారు.

# వృత్తి నిబద్ధతతో పని చేయాలి

*కేసముద్రం, జనవరి 10, ప్రభాతవార్త*

నూతనంగా భాధ్యతలు చేపట్టి విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పని చేయాలని మండలంలోని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య కోరారు. కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులకు శుక్రవారం సర్వీస్ బుక్స్‌ను అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఎక్కువగా పేద విద్యార్థులే విద్యను అభ్యసించేందుకు వస్తారని, వారికి నాణ్యమైన విద్యను అందించడంలో అంకితభావంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల శ్రీధర్, బీరం జనార్ధన్‌రెడ్డి, శ్రీధర్, ప్రమీల, వెంకన్న, గోపికృష్ణ, శ్రీనివాస్, సీఆర్పీ పద్మ పాల్గొన్నారు.




# మందకృష్ణ మాదిగకు మద్దతుగా మహబూబాద్ జిల్లాకు తరలి రావాలి :

## ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిడతపల్లి యాకయ్య

*కొత్తగూడ జనవరి 10 ప్రభాత వార్త :*

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింత అనిల్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి మానుకోట జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ 17 తారీకు మానుకోట జిల్లాకు గౌరవ



మందకృష్ణ మాది వస్తున్నారు. కావున మండల కేంద్రంలో ఉన్నటువంటి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలందరూ కవులు కళాకారులు, డప్పు కళాకారులు మాదిగ బిడ్డలందరూ సంకకు డప్పు వేసుకొని మండల కేంద్రంలో ప్రదర్శన చేసి మానుకోటకు వెళ్ళవలసి ఉంటుందన్నారు. గనక మండలంలో ఉండబడే ప్రజలందరూ తరలి రావలసిందిగా పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఆగస్టు ఒకటో తారీకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో అన్ని రాష్ట్రాల కంటే ముందు ఎస్సీల వర్గీకరణ చేస్తామని చెప్పి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీల వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఫిబ్రవరి 7వ తారీఖు జరగబోయే 1000 గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన జరగకముందే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణపై స్పష్టమైన వైఖరిని తెలియజేయాలి లేదు అంటే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ మాదిగ ఉపకులాల సత్తా ఏంటో చూపిస్తామనిఅన్నారు. ఫిబ్రవరి 7 తారీఖు రోజున ఏది జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ప్రచార కార్యదర్శి బాల్య శంకర్ మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు మైసూ సమ్మయ్య మాదిగ, మండల కార్యదర్శి మిడతపల్లి విక్రమ్ మాదిగ, అధికార ప్రతినిధి తాళ్ల పెల్లి ప్రభాకర్ మాదిగ, కోశాధికారి గుడేలి రవి మాదిగ, మండల సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న మాదిగ, సూరయ్య మాదిగ బోడ రవి మాదిగ, ఈశ్వరయ్య మాదిగ, కత్తి శంకర్ మాదిగ, చింత ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులం నవోదయ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షల కోసం బుక్స్ పంపిణీ చేసిన : సిఐ కే బాబురావు

*కొత్తగూడ జనవరి 10 ప్రభాత వార్త :*

మండల కేంద్రం ఓటాయిలో ఎంపీపీఎస్ పాఠశాలలో నాలుగవ తరగతికి మరియు ఐదవ తరగతికి గురుకులం నవోదయ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షల కోసం పాఠశాల కు చెందిన చిన్నారులకు ఉత్తీర్ణత సాధించుట కోసం మెరుగైన ఫలితాలు పొందడం కోసం విద్యార్థులకు బుక్స్ గూడూరు సిఐ కోట బాబురావు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు రానున్న పోటీ పరీక్షల్లో 10/10 మెరుగైన ఫలితాలు రాబట్టాలంటే విద్యార్థులు వీలైనంత హోం వర్క్ చేయాలన్నారు. ఉదయం లేవగానే ప్రతి సబ్జెక్టును ఇష్టంతో చదవాలి మొబైల్ ఫోన్లను వాడరాదు సినిమా రంగానికి టీవీలో వచ్చే కార్యక్రమాలకు దూరంగా ఉండాలి, ప్రతిరోజు పలు దినపత్రికలు చదవాలి సమస్య ఉన్న సబ్జెక్టు పై సంబంధిత ఉపాధ్యాయులతో తెలుసుకోవాలి తల్లిదండ్రులను పెద్దలను గౌరవించాలి క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి సమాజంలో నడవాలి మార్గదర్శకంగా నిలవాలి అని దిశ నిర్దేశం విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ రమాదేవి, ఎస్సై పి కుశకుమార్, గంగారం ఎస్సై రవికుమార్ బానోత్ రూప్ సింగ్, వల్లెపు రంజిత్ పాల్గొన్నారు.



# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి..

## రాష్ట్ర దేవాదయ శాఖ కమిషనర్ శ్రీధర్

## స్వామివారిని దర్శించుకున్న దేవాదాయ కమీషనర్

**కాళేశ్వరం, జనవరి 10, ప్రభాతవార్త**

పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్ అన్నారు. శుక్రవారం మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలు మహా కుంబాబిషేకం, ఆలయ అభివృద్ధి పనులపై లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు కుటుంబ సభ్యులతో కలిసి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం అనంతరం ఈఓ కార్యాలయంలో ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పెండింగ్ ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాలు విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వచ్చే నెల 7వ తేది నుండి 9వ తేది వరకు మూడు రోజుల పాటు మహా కుంబాబిశేఖం నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.మహా కుంబాబిషేకానికి అభిషేకానికి భక్తులు వెళ్తారు కాబట్టి దేవస్థానం అధికారులను సమన్వయం చేసుకొని కుంభాభిషేకానికి రాజగోపురంపైన ఒకేసారి 20 మందివరకు నిల్చోడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు 19 లైన్ డిపార్ట్‌మెంట్‌ల ద్వారా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర ఛతీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి, ఇతర జిల్లాల నుండి సుమారు రోజుకు 50 వేల మందికిపైగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుందని వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని వన్ వే రూట్ ఏర్పాటు చేసి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ ద్వారా అన్ని డిపోలనుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నది పరిసరాలలో మహిళలు బట్టలు మార్చుకునేందుకు కొన్ని శాశ్వత గదులతో పాటు తాత్కాలిక గదులను ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, జన సందోహం ఉండేచోట చలువ పందిళ్ళు, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు టీమ్ వర్క్ చేయాలని, చేసే విధుల్లో ఒక్కరిపై భారం పడకుండా అందరూ బాద్యత తీసుకోవాలని అన్నారు. నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. అందరు సమన్వయంతో కలిసికట్టుగా కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. తిరిగి తాను కుంబాబిషేకానికి వస్తానని. అప్పటి వరకు మిగిలిన పనులు పూర్తి కావాలని తెలిపారు. జనరేటర్ సౌకర్యం, బట్టలు మార్చే గదులు..నేషనల్ హైవేకు అటవీ అనుమతులు, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖలు పెండింగ్ పనులు పూర్తి చేయాలని, సమాచార శాఖ ద్వారా పబ్లిసిటీ చేయాలన్నారు. నేషనల్ హైవే పై కుదురుపల్లి బ్రిడ్జి దగ్గర రోడ్డు వైడనింగ్ పనులు పూర్తి చేయలాని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, దేవాలయ ఈఓ మారుతి, రీజనల్ జాయింట్ కమీషనర్ రామకృష్ణరావు, డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రయ్య, దేవాదాయ శాఖ పరకాల డివిజన్ ఇన్స్‌పెక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాల్లో ముక్కోటి ఏకాదశి ప్రత్యేకపూజలు

## భక్తుల ఉత్తర ద్వార దర్శనం



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని జనగామ జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలకేంద్రాలు, గ్రామాల్లో ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముఖ్యంగా వేంకటేశ్వరస్వామి, విష్ణుమూర్తిలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు.



ఈసందర్భంగా స్వామివార్లను ఉత్తర ద్వారా భక్తులు దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని బాణాపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఈసందర్భంగా శ్రీమాన్ కృష్ణమాచార్య సిద్ధాంతి ఆధ్వర్యంలో స్వామివారికి కళ్యాణం నిర్వహించిన అనంతరం ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా భక్తులు ఉత్తర ద్వార దర్శనంలో అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధానానికి శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు పోటెత్తడంతో పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ పి.దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఐలు చెన్నకేశవులు, రాజేష్‌కుమార్ తోపాటు ఇతర పోలీసు సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో విష్ణుమూర్తికి ప్రత్యేపూజలు నిర్వహించగా భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా గాజుల నిరంజన్

**పరకాల జనవరి 10 (ప్రభాత వార్త ) :**

బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా గాజుల నిరంజన్ ను ఎన్నుకున్నారు.. ఈ మేరకు జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్య.క్షుడు నిరంజన్ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడిగా తనను నియమించిన జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, మాజీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, రాష్ట్ర నాయకులు పెసర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, ఎన్నికకు సహకరించిన బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.భారతీయ జనతా పార్టీలో కార్యకర్త స్థాయి నుండి వివిధ హోదాల్లో పనిచేస్తూ పరకాల పట్టణ అధ్యక్షునిగా ఎన్నుకున్నారన్నారు . సాధారణ కార్యకర్తకు సైతం పదవులు వస్తాయనడానికి తనే నిదర్శనమన్నారు. పట్టణంలో కార్యకర్తలందరికీ అందుబాటులో ఉంటూ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఇచ్చే పిలుపు మేరకు పార్టీ కార్యక్రమాలను నిర్వహించిన విజయవంతం చేస్తామన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేవరకు పోరాడుతామన్నారు. రానున్న రోజుల్లో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు శక్తివంచన కృషి చేస్తానన్నారు. కార్యకర్తలే తనకు బలమని అలాంటివారికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అర్ధరాత్రి సైతం సంప్రదించవచ్చన్నారు. తనపై నమ్మకం ఉంచి తనను పట్టణ అధ్యక్షుడిగా నియమించిన జిల్లా, రాష్ట్ర, అధ్యక్షులు, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలపుతున్నట్లు పేర్కొన్నారు.



# ప్రభుత్వ భూమికి బారిగేట్లతో రక్షణ






**నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త**

పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల 702 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమికి అధికారులు బారిగేట్లతో రక్షణ ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తే నెక్కొండ రోడ్డులో ఇండ్ల పక్కనే ఉన్న భూమిలో 2014లో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లుగా చేసి అందులోకి పోవడానికి ప్రధాన రహదారి నుంచి దారిని ఏర్పాటు చేశారు. అప్పట్లో సర్వే నెంబర్ 702లో ఉన్న ప్రభుత్వ భూమిని సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఆక్రమించుకొని వెంచర్‌లోకి దారి చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ దారిని ఆసరా చేసుకొని సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లను విక్రయించారు. ఇదిలా ఉండగా ఈ వెంచర్‌ను ఆనుకొని రెండు సంవత్సరాల క్రితం మరో రియల్ ఎస్టేట్ గ్యాంగ్ సుమారు నాలుగు ఎకరాలలో వెంచర్ చేసి ప్లాట్లు చేశారు. ఇదే దారిని ఆసరా చేసుకొని తమ వెంచర్‌లోకి దారి చూపించారు. ఈ క్రమంలో కూడా నూతనంగా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సైతం ఘర్షణలు జరిగాయి. ఇదిలా ఉండగా బుదవారం రెవిన్యూ అధికారులు ఈ రెండు వెంచర్లలోకి పోయే దారి ప్రభుత్వ భూమి కావడంతో రెవిన్యూ అధికారులు జేసీబితో ప్రభుత్వ భూమికి ఇరువైపుల కందకాలు తీశారు. దీంతో ఆ వెంచర్‌లోకి దారి లేకుండా పోయింది. తాజాగా శుక్రవారం రెవిన్యూ అధికారులు ఇట్టి స్థలం ప్రభుత్వ భూమి అని ఎవరైనా భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని బ్యానర్ కట్టగా ట్రాఫిక్ పోలీసులు రోడ్డుకు అడ్డంగా బారిగేట్లను పెట్టి రక్షణ కలించారు. పది సంవత్సరాల క్రితం ఎంతో ఆశపడి ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇటీవల తీసిన వెంచర్‌లలో సైతం ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి తమ ప్లాట్లలోకి పోయేందుకు దారి లేకుండా పోయింది. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు తమ పరిస్థితి ఏమిటని వాపోతున్నారు. మొత్తానికి అటు రెవిన్యూ అధికారులు, మున్సిపల్ టౌన్ ప్లాన్ అధికారులు కలిసి ప్రభుత్వ భూమిని గుర్తించి స్వాధీనం చేసుకోవడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వెంచర్‌లలోకి దారిని ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రధాన రహదార్ల ప్రక్కన ఉన్న సాగునీటి కాల్వలను సైతం ఆక్రమించుకొని పైపులు వేసి దారులు నిర్మించుకున్నారు. ఇలా గడిచిన పదేండ్లలో రియల్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ భూ ఆక్రమణలకు పాల్పడ్డారు. ఇప్పటికైనా అధికారులు మేలుకొని ఎక్కడైతే ప్రభుత్వ భూములతో పాటు కాల్వలు ఆక్రమణకు గురయ్యాయో పరిశీలించి స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు.

## పశు సంపదను పెంచుకోవాలి

**-పశువైద్యాధికారి మనోహర్ కృష్ణకుమార్**

*మరిపెడ,జనవరి10,ప్రభాతవార్త:*



మండలంలోని పలు గ్రామాల రైతులు పశువైద్యాధికారుల సలహాలతో పశుసంపదను పెంచుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ హెచ్.మనోహర్ కృష్ణకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎడ్జెర్ల, నీలికుర్తి గ్రామాల్లో పశువులకు ఉచిత చికిత్స శిభిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ కృష్ణకుమార్ మాట్లాడుతూ గోపాలమిత్ర సెంటర్‌లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్స శిభిరం నిర్వహించామన్నారు. ప్రతి రైతు పశువులు ఎదకు రాగానే ఎద లక్షణాలు గర్తించి సరైన సమయంలో రైతులు తప్పనిసరిగా మేలజాతి ఆడ దూడ మాత్రమే జన్మించే విధంగా లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించడం జరుగుతుందన్నారు. 90శాతం మేలు జాతి ఆడదూడలు పట్టి పశువుల మంద త్వరితగతిన అభివృద్ధి చెంది పశుపోషణ మరింత లాభసాటిగా మారుతుందన్నారు. కృత్రిమ గర్భధారణ చేసిన తర్వాత 90రోజులకు తప్పనిసరిగా చూడి నిర్ధారిత పరీక్ష చేయించుకోవాలన్నారు. ప్రతి శిభిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిభిరానికి 87పశువులు రాగా 19ఎదకు రాని పశువులకు, ఒక ఆవుకి కృత్రిమ గర్భధారణ, 14గేదెలకు చూడి పరీక్షలు, 42దూడలకు, గేదెలకు నట్టల నివారణ మందులు, 11గర్భకోశ వ్యాదులకు చికిత్స అందజేసినట్లు తెలిపారు. ఉచితంగా మినరల్ మిక్చర్, నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమనాథం, ఎం.అనిల్, లక్షాధికారి, శ్యామ్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**-గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయాలు**

*మరిపెడ,జనవరి10,ప్రభాతవార్త:*



మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు కుటంబ సమేతంగా తెల్లవారుజామునే తలంటు స్నానాలు ఆరచించి నూతన వస్త్రాలు ధరించి ఆలయాలకు చేరుకున్నారు. దీంతో ఆలయాలన్ని గోవిందనామస్మరణతో మారుమోగాయి. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆలయాలను విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో, చలువ పందిళ్లతో అలంకరించారు. ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నట్లైతే కష్ట,నష్టాలు పోయి సుఖాలు కలిగి అష్టఐశ్వర్యాలతో, పాడిపంటలతో తులతూగుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ మేరకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## గంజాయి రవాణదారుల అరెస్ట్

**-రూరల్ సిఐ సర్వయ్య**

*కురవి,జనవరి10,ప్రభాతవార్త:*

గంజాయి రవాణ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య తెలిపారు. శుక్రవారం వారు వివరాలు వెల్లడిస్తూ ఖమ్మం-కురవి రోడ్‌లో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కురవి ఎస్సై గంద్రాతి సతీష్ తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కురవికి చెందిన కట్ల ఉమెష్, తూర్పుతండాకు చెందిన ఆంగోతు రాములు ద్విచక్ర వాహనంపై వస్తూ తప్పించుకునే ప్రయత్నం చేయగా వారిపై అనుమానం వచ్చి వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద 1.5కెజి గంజాయి ఉన్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిని విచారించగా చింతూరు నుండి కురవికి గంజాయి రవాణా చేసి ప్యాకెట్‌లుగా చేసి కురవి, మహబూబాబాద్‌లో విక్రయించుటకు తెస్తున్నట్లు తెలిపారు. గంజాయితో పాటు 3సెల్‌ఫోన్‌లు, ద్విచక్ర వాహనాన్ని స్వాదీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పెర్కొన్నారు. ఈ తనిఖిల్లో ఏఎస్సై వెంకన్న, హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది భద్రు, నరేష్, హరిబాబు, గణపతిలు ఉన్నారు.

## కారుణ్య నియామకాల ఉత్తర్వులను విడుదల చేయాలి

**-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్**

*కురవి,జనవరి10,ప్రభాతవార్త:*



క్యాబినెట్ సబ్‌కమిటీ ఆమోదించిన కారుణ్య నియామకాల ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల, మొద్దులగూడెం పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కారుణ్య నియామకాలకు సంబందించిన ఉత్తర్వులను విడుదల చేసి 588మంది ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. పదవీ విరమణ అయిన వారి సొమ్మును వెంటనే అందజేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు పెంపు అశాస్త్రీయమని పునరాలోచన చేయాలన్నారు. ఇటీవల కుల గణన చేసిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించాలన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకన్న, శ్రీరాములు, లత, ఇందిర, భాగ్యలక్ష్మి, విష్ణు, దార్ల సునిల్, సరిత, కావ్య, లక్ష్మా తదితరులు పాల్గొన్నారు.

## పత్రికల్లో వార్త పత్రికకు ప్రత్యేక బ్రాండ్

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*బయ్యారం,జనవరి10,ప్రభాతవార్త:*



నేటి పత్రికల్లో వార్త పత్రికకు ప్రత్యేక బ్రాండ్ ఉందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతుసహకార సంఘం కార్యాలయంలో బయ్యారం మండల వార్త పత్రిక రిపోర్టర్ సంకపల్లి సుమన్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్త పత్రిక క్యాలెండర్-2025ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ వార్త పత్రిక నేటి సమాజంలో నిజమైన నికార్సైన వార్తలను 1997నుండి నేటి వరకు ప్రభుత్వానికి, ప్రజలకు మద్య వారధిగా నిలబడుతూ పత్రిక విలువలను కాపాడుతూ ముందు వరుసలో ఉందని, వార్త పత్రిక ప్రజల మద్య చిరస్మరణీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సిఐ రవికుమార్, తిరులమ ప్రభాకర్‌రెడ్డి, వెంకటపతి, సూరం సుధాకర్‌రెడ్డి, సంపత్, నాగరాజు, వీరస్వామి, చంద్రారెడ్డి, మంగిలాల్, లక్ష్మి ప్రెస్‌క్లబ్ విలేఖరులు ఇంద్రారెడ్డి, కపిల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గణిత ఉపాధ్యాయునికి సన్మానం

*మహబూబాబాద్ రూరల్,జనవరి10,ప్రభాతవార్త:*

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శారధ ఎడ్యుకేషనల్ సొసైటి, స్కైలైఫ్ ఫౌండేషన్ వారు కంబాలపల్లి గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాసరావుకు ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం చేయగా శుక్రవారం కంబాలపల్లిలో ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం రమేష్‌బాబు, ఉపాధ్యాయ బృందం విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహన్‌బి, శ్రీధర్‌రెడ్డి, తిరుపతి, శిభారాణి, సతీష్‌కుమార్, సోమేశ్వర్, ఝాన్సీ, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, కృష్ణమూర్తి, యుగేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యారంగ బలోపేతంలో యుటిఎఫ్ విశేష కృషి

*మహబూబాబాద్ రూరల్,జనవరి10,ప్రభాతవార్త:*



ప్రభుత్వ విద్యారంగ బలోపేతంలో యుటిఎఫ్ కృషి అభినందనీయమని మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ వారు జిల్లా విద్యాశాఖ అధికారిని కలసి యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్, అద్యాపక దర్శినిని ఆవిష్కరించారు. ఈ విద్యాసంవత్సరం ఎస్ఎస్‌సిలో ఉత్తమ ఫలితాలు సాదించేలా సమిష్టిగా కృషిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో స్వప్న, వెంకటేశ్వర్లు, నాగమల్లయ్య, రమేష్, భద్రునాయక్, మంజుల, హుస్సెన్, మంజుల, హరినాయక్, రాజశేఖర్, ప్రవీణ్‌కుమార్, శైలజ, హచ్చునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన ఉత్సవాల్లో సత్తాచాటిన విద్యార్థులు

*మహబూబాబాద్ రూరల్,జనవరి10,ప్రభాతవార్త:*



స్వామి వివేకానంద యువజన ఉత్సవాల్లో భాగంగా జాతీయ సేవా పథకం కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా క్రీడోత్సవాల్లో మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు సత్తాచాటారు. ఈ క్రీడోత్సవాల్లో కళాశాలకు చెందిన క్లాసికల్ డాన్స్‌లో రిషిక ప్రథమ బహుమతి, జానపద నృత్యంలో సాత్విక బృందం మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. పోస్టర్ పెయింటింగ్ విభాగంలో మెహరతి తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం విద్యార్థినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్‌లు స్వాతి, కిరణ్‌కుమార్, సాదిక్‌అలీ, శ్రీను, సరిత, సురేందర్, నవీన్, సృజన, నాగేశ్వరరావు, అప్రోచ్, శ్రావణ్, యాకన్న, రవి, లక్ష్మి, భాగ్యలక్ష్మి, సత్యనారాయణ, కళావతిలు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం

**గార్ల బయ్యారం సి ఐ రవి కుమార్.**

*బయ్యారం, ప్రభాత వార్త, జనవరి 10.*

సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు ఊర్లకు వెళ్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గార్ల బయ్యారం సిఐ రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బయ్యారం సిఐ మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాతి వేళల్లో, వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో మండల పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా బయ్యారం పోలీస్ పోలీస్ స్టేషన్ నెంబర్ 24..7, 8712656973 కు సమాచారం ఇవ్వాలి అని గార్ల బయ్యారం సీఐ తెలిపారు.

# వైభవంగా ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి

**-భక్తులకు ఉత్తరద్వారం**

**ద్వారా స్వామివారి దర్శనం**

*గార్ల, జనవరి10 ప్రభాతవార్త:*

మండలంలో ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకొని మండల ప్రజలు, భక్తులు వివిధ ఆలయాలలో స్వామి వారిని దర్శించుకొని భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం ప్రజలు వేకువ జామునే లేచి తలంటు స్నానాలు ఆచరించి మండల పరిధి, స్థానిక ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక శ్రీవెంకటేశ్వస్వామి, భవాని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం, శ్రీలక్ష్మీసమేత లక్ష్మీనారాయణ స్వామి, మర్రిగూడెం శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆలయ అర్చకులు రామాయణం అచ్యుతాచారీలు, నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ, కాందూరి లక్ష్మీనారాయణ చారీలు, రామాయణంరామాచార్యులు, విష్ణుమూర్తులకు మంత్రోత్స రణలతో మంగళస్నానాలు జరిపించి, పట్టువస్త్రాలు సమర్పించి, వివిధ రకాల పూలమాలలు, తులసి మాలలతో వైభవంగా అలంకరించారు. శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయలంలో తెల్లవారుజాము 5గం.లకు భక్తులచే సామూహిక కుంకుమార్చన



నిర్వహించడం జరిగింది. మండలంలో వివిధ ఆలయాల్లో ఉత్తర ద్వారం తెరవడంతో భక్తులకు ఉత్తరద్వారా దర్శనం లభించింది. భక్తులు విష్ణుమూర్తికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించి తనివితీర దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సూర్యుడు ధనుస్సు ఓ ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మద్య ముక్కోటి ఏకాదశి వస్తుందని, విష్ణుమూర్తి దక్షిణా యనంలో శయనించి ముక్కోటి ఏకాదశిన ఉత్తర ధిశగామేల్కొంటు భక్తులకు ఉత్తరద్వారా దర్శనం ఇస్తారని, శ్రీమహ విష్ణునకు ప్రీతికరమైన రోజు ఏకాదశి ఎంతో శుభదినంగా చెప్పుకోవచ్చని తెలిపారు. దీంతో మండల పరిధి ఆలయాల్లో తెల్లవారు జాము నుండియే భక్తుల రద్ది పెరిగి ఆలయాలు కిటకిటలాడాయని, ఏకాదశినాడు స్వామి వారిని దర్శించుకుంటే సర్వసుఖాలు కలుగుతాయని ఆలయ అర్చకులు ఈసందర్భంగా భక్తులకు వివరించారు. ధనుర్మాస ఉత్స వాలలో భాగంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో స్వామివారికి, అమ్మవారికి అభిషేకాలు జరిపించి, సామినేని నాగేశ్వరరావు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి అలంకరించారు. జక్కుల పాండురంగారావు భక్తజన మండలి ఆద్వర్యంలో 108పర్యాయములు విష్ణు సహస్రనామ, స్తోత్ర పారాయణ స్వామి, అమ్మవారలకు భక్తిగా జరిపించారు. తెల్లవారుజాము 4గంటల నుండియే ఉత్తరద్వార దర్శనం కల్పించారు. స్వామివారికి, అమ్మవారలకు కమల్‌కుమార్ అగ్రవాల్ గజపూల మాలలు సమర్పించి అలంకరించారు. కందునూరి ఉపేందర్ అరుణ దంపతులు పూజాకార్యక్రమంలో పాల్గొని భోగం సమర్పించి పులిహోర ప్రసాదం భక్తులకు పంచిపెట్టారు. మండల పుష్పఅలంకరణ గడ్డిపాటి శివకృష్ణ దంపతులు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు దంపతులు, రాంబాబు దంపతులు, పర్చూరి కుటుంబరావు కనకలక్ష్మీ, దంపతులు, పుల్లఖండం వేణుమాదవ్ దంపతులు, శ్రీనివాస్‌గుప్తా దంపతులు, వేమిశెట్టి శ్రీనివాస్, కవిత దంపతులు, పబ్బిశెట్టి రంగారావు తరంగణి దంపతులు, పులిమాటి జయలక్ష్మీ, భేతివెంకటేశ్వర్లు, కంఠంలక్ష్మీ, మానస, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ఇంధిరమ్మ ఇండ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*గార్ల, జనవరి10 ప్రభాతవార్త:*

గూడులేని అర్హులైన నిరుపేదలందరికి ఇంధిరమ్మ ఇండ్లు వర్తింపచేసి అందించి సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంధిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు 5లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఇంధిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణంనకు శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, మండల అధికారులతో కలిసి భూమిపూజలు చేశారు. ఇంధిరమ్మ ఇండ్ల కోసం ఇంటింటి సర్వేలను



ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని, ఇంధిరమ్మ ఇండ్లను అందించడంలో పారదర్శకతను పాటించి అర్హులైన ప్రతి ఒక్కనిరుపేదకు పథకంను వర్తింప చేయడం జరుగుతుందని, ఎటువంటి అపోహలు అనుమానాలు పెట్టుకోరాదని, అర్హులందరికి అందించడం జరుగుతుందన్నారు. మోడల్ ఇంటి నిర్మాణం బట్టి అర్హులు ఇంటినిర్మాణం చేసుకోవాలని, లేదంటే తమకు ఇష్టంవచ్చినట్లు ప్రభుత్వం వెసులుబాటు కల్పించబడిందని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభ్యున్నతిని సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రవీందర్, ఎంపిడిఓ మంగమ్మ, డిప్యూటి తహశీల్దార్ సుదాకర్‌నాయక్, గార్ల బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై రియాజ్‌పాష, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, మాజీఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, మాజీసర్పంచ్ అజ్మీర బన్సిలాల్, నాయకులు భూక్య నాగేశ్వరావు, గంగావత్ రాంసింగ్, హాథిరాంనాయక్, సురేష్, యాకూబ్‌పాష, రాజీవ్, తదితరులున్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, జనవరి10 ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభ్యున్నతిని సాధించాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో మండలంలోని వివిద గ్రామాలకు చెందిన అర్హులైన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదిముభారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని 24మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముభారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని దశలవారిగా హామీలను అమలు



చేయడం జరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకొని సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రవీందర్, ఎంపిడిఓ మంగమ్మ, డిప్యూటి తహశీల్దార్ సుధాకర్‌నాయక్, సొసైటిచైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, గార్ల బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై రియాజ్‌పాష, పార్టీ మండల అద్యక్షులు ధనియా కుల రామారావు, మాజి ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజీసర్పంచ్ అజ్మీర బన్సిలాల్, నాయకులు భూక్యనాగేశ్వరావు, గంగావత్ రాంసింగ్, బాణోత్ హాథిరాం, సురేష్, యాకూబ్‌పాష, అందనాల రాజీవ్, చాంద్‌మల్, తదితరులున్నారు.

## ముందస్తు సంక్రాంతి రంగోలి సంబురాలు

*గార్ల, జనవరి10 ప్రభాతవార్త:*



మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు వివిధ రంగులతో ముగ్గులు అలంకరించి ముందస్తు సంక్రాంతి రంగోలి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈనెల11 నుండి ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి ముందస్తు సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి.రమేష్ ఆద్వర్యంలో ఉపాద్యాయురాలుతో కలిసి బాలికలకు ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా బాలికలు వివిధ రంగులతో భోగి, సంక్రాంతి పండుగల సంప్రదాయాలను ఉట్టిపడే విధంగా ముగ్గులు వేసి రంగులు నింపి తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు ఈకంప్యూటర్ యుగంలో మన సంస్కృతి సంప్రదాయాలను మరిచి పోతున్నారని, సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేస్తు భోగి, సంక్రాంతి పండుగల విశిష్టతలను విద్యార్థులకు వివరించారు. పండుగ విశిష్టతలను వివరిస్తు వేసిన ముగ్గుల పోటీలలో విజేతలను ఎంపిక చేయడమే కాక పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్స హక బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయుట కోసం ఈముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీ పథకాలను వెంటనే అమలుచేయాలి

*గార్ల, జనవరి10 ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ పథకాలు(ఆరుగ్యారంటి)లు అమలుచేసి హామీలను నిలబెట్టుకోవాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐపార్టి గిరిప్రసాద్ భవన్‌లో ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు రైతులు తీసుకున్న రుణాలు మాఫీ సక్రమంగా జరగలేదని, రైతులందరికి 2లక్షల రుణమాఫిని వర్తింపచేయాలని, అర్హులైన నిరుపేదలందరికి ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడ్డాక 100రోజులలో ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని వాగ్ధానం చేసి అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపనా చేస్తుందన్నారు. గత 10యేండ్లకు పైపడి రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా, ప్రభుత్వం అందిస్తున్న రేషన్‌బియ్యంను పొందలేక మద్య, పేదప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్నా, కొత్తపాత రేషన్‌కార్డులు మంజూరు చేసి ప్రభుత్వ పథకాలకు అర్హత కల్పించాలన్నారు. మూడవ రైల్వేలైన్ నిర్మాణంలో మండల పరిధి రాంపురం, మద్దివంచ గ్రామాల రైతుల పోలాలను తీసుకొని ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదని వెంటనే చెల్లించాలని, రాంపురం సమీపంలోని పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించి నిర్మాణం పూర్తి చేసి ఆయా గ్రామాల ప్రజలు యేండ్లతరబడి పడుతున్నఅరిగోస కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు రాగం రమేష్, దూపాటి జనార్ధన్, పిల్లి వీరయ్య, కట్టెబోయిన భిక్షమయ్య, ధరావత్ వీరన్న, సర్వర్‌మియా, భిక్షం, ఇల్లుటూరి వెంకన్న, తదితరులున్నారు.



## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త



మండలంలోని శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ శాశ్వత ధర్మకర్త అర్చకులు కొండా కృష్ణస్వామి, వేకువ జామునే ఉత్తర ద్వార దర్శనం ద్వారా దేవతామూర్తులు దేవతామూర్తులు భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడంతో వేకువ జామునుండే భక్తులు సీతరామచంద్రస్వామి దర్శనం కోసం పోటెత్తారు. ప్రతీ యేడు వైకుంఠ ఏకాదశి రోజు విష్ణు ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేసి భక్తులు ఆ దారి గుండా దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని కృష్ణస్వామి పేర్కొన్నారు. అనంతరం ప్రసాదవితరణ, ప్రత్యేక పూజలు, అర్చనలు తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల భక్తులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి నల్లబెల్లి మండల శాఖ నూతన అధ్యక్షుడిగా వినయ్‌గౌడ్

నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ నల్లబెల్లి మండల శాఖ నూతన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన తడుక వినయ్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. వినయ్‌గౌడ్ గతంలో బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎనలేని సేవలు చేస్తూ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. తన కృషిని గుర్తింపుగానే మండల అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషణ్‌రెడ్డికి, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. త

## సిద్దార్థలో నేడు ముగ్గుల పోటీలు

చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకులంలో నేడు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి తెలిపారు. మొదటి, రెండవ, మూడవ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు అందివ్వడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం సమయంలో ముగ్గుల పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. ఆసక్తి గల మహిళలు యువతులు విద్యార్థులు 12గంటల లోపు తమ పేర్లు నమోదు చేసుకొని పోటిల్లో పాల్గొని ప్రతిభను చాటుకోవాలన్నారు.

## ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న క్రమంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన చెన్నారావుపేట గ్రామ సమీపంలో శుక్రవారం నెలకొంది. చెన్నారావుపేట, ఉప్పరపల్లి ప్రధాన రహదారి ఈర్యతండా సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో కాల్‌నాయక్‌తండాకు చెందిన వసంత, ఉప్పరపల్లికి చెందిన మడిశెట్టి నవీన్‌లకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. వెంటనే సమాచారం అందుకున్న 108 అత్యవసర సిబ్బంది రాజేంద్రప్రసాద్, అజీజ్‌పాషలు ఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితలు

దుగ్గొండి, జనవరి 10, ప్రభాతవార్త

విద్యార్థుల క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం వరంగల్ జిల్లా



కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు పెన్నులు, డిక్షనరీలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు వచ్చే విధంగా చేయాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి 10/10 సాధించి పాఠశాలకు మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. చదువకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, ఆర్ఐ శేఖర్, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

దుగ్గొండి, జనవరి 10, ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం



ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండి అనుకున్న గమ్యం నెరవేర్చాలన్నారు. విద్యార్థులు వివిధ రంగులతో ముగ్గుల పోటీల్లో పాల్గొని ముగ్గులను వేశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, జుంబిలాల్, శ్రీనివాస్, సతీష్, సుశీల, సంధ్యారాణి, పీడీ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి సందర్భంగా టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరిపై ఆ వైకుంఠ వాసుడి దివ్య ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తూ నర్సంపేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవాండ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామిని వేకువ జామున కుటుంబ సమేతంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని శ్రీవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సు:ఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు.

## పదవ ముగ్గుల పోటీలను విజయవంతం చేయండి

నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త

గత పది సంవత్సరాలుగా నర్సంపేట పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ మహిళల ఆదరాభిమానాలు చొరగొంటూ అదే స్పూర్తితో గోక లీలావతి జ్ఞాపకార్ధం పదవ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు, సెక్రటరీ గోక వినోద్‌బాబు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ అధ్యక్షులు గోక రామస్వామి పర్యవేక్షణలో ఈ నెల 12వ తేది ఆదివారం మల్లంపల్లి రోడ్డు నందు మినీ స్టేడియంలో భారీ ఎత్తున జబర్దస్త్ ఫేమ్ వర్ష స్పెషల్ అట్రాక్షన్‌గా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి 11116 ఒకరికి, రెండవ బహుమతి 5116 ఇద్దరికి, మూడవ బహూమతి 3116, ముగ్గురికి 1116లు ప్రత్యేక బహుమతులు పది మందికి అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల మహిళలు 9849748488 నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కర్నాటి పార్వతమ్మ

నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త



ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కాలాంబ ఆదేశాల మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిళి సునీతారావు చేతుల మీదుగా రెండవసారి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియామక పత్రాన్ని కర్నాటి పార్వతమ్మ అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికకు కృషి చేసిన ఏఐసీసీ కమిటీకి, రాష్ట్ర నాయకత్వానికి జిల్లా ఎమ్మెల్యేలకు, ఎంపికలకు, చైర్మన్‌కు తోటి మహిళా కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## కమ్మసంఘం కార్యాలయం ప్రారంభం

ఖానాపురం, జనవరి 10, ప్రభాతవార్త

మండలంలో కాకతీయ కమ్మ సంఘం కార్యాలయాన్ని అధ్యక్షులు దేవినేని వేణుకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. వైకుంఠ ఏకాదశి రోజున దేవదేవుని ఆశీస్సులతో ఇట్టి కార్యక్రమాన్ని అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కమ్మ సంఘం పూర్వ అధ్యక్షులు, సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్ మెటీరియల్ అందచేత

**చిల్పూర్, జనవరి 10 (ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో శుక్రవారం రేవూరి రమణరెడ్డి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్,పరీక్ష ప్యాడ్‌లు పెన్నులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ శ్రీనివాస్ రావు, మోహన్ రెడ్డి, కృష్ణకిషోర్, శ్రీనివాస్‌రావు, మోహన్ రెడ్డి, మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిషప్ తుమ్మబాల హైస్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**బచ్చన్నపేట, జనవరి 10 (ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం మొండికుంట స్టేజ్‌వద్ద గల తుమ్మబాల



పాఠశాలలో శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా బాలికలకు రంగవల్లి పోటీలు బాలురకు కైట్ కాంపిటీషన్ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్. ఎంవై బాలారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జనగామ టౌన్, జనవరి 10 (ప్రభాతవార్త :**

2024-25 సంవత్సరానికి అర్హత కలిగిన బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థిని, విద్యార్థులు అందరూ పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ కొరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్కాలర్‌షిప్ కొరకు సంబంధిత కాలేజీలు డిజిటల్ కీ ని ఉపయోగించి మాత్రమే విద్యార్థిని విద్యార్థుల అప్లికేషన్లను తమ కార్యాలయానికి పంపవలసిందిగా ఆయన ప్రకటనలో కోరారు. పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ 2025, మార్చి 31వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి

**రఘునాథపల్లి, జనవరి 10 (ప్రభాతవార్త :**

బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కిసాన్ మోర్చా మండలఅధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుపరుచాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా బిజెపి మండలఅధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరాకు 15వేలు ఇవ్వాలని, రెండులక్షలు ఆపై ఉన్న రైతులకు కూడా రుణమాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు యాదవ్, బీజెవైఎం జిల్లా కార్యదర్శి బోళ్ల అఖిల్, సీనియర్ నాయకులు మంద రాములు, ఉడుత రంజిత్ యాదవ్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## పోటీ పరీక్షల ఫౌండేషన్‌కోర్స్‌కు గడువు పొడిగింపు

**జనగామ టౌన్, జనవరి 10 (ప్రభాతవార్త :**

పోటీ పరీక్షల ఫౌండేషన్ కోర్సుకు గడువు పొడిగించినట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి బి.రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీసర్కిల్ హైదరాబాద్ వారు గ్రూప్స్ వన్, టు, త్రీ, ఫోర్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి నాలుగు నెలల ఉచిత బేసిక్ ఫౌండేషన్ కోర్సుకు దరఖాస్తుల గడువు 2025, ఫిబ్రవరి 15వ తేదీ వరకు పెంచినట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి బి.రవీందర్ పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో దరఖాస్తును కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ కార్యాలయంలో అందచేయాలని ఆయన ప్రకటనలో కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల హనుమకొండలో ముందస్తు సంక్రాంతి

### రంగవల్లుల పోటీలు మరియు వేడుకల నిర్వహ ణ

**(ప్రభాతవార్త,హనుమకొండ (విద్యా విభాగం )**

జనవరి 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ అద్భుతమైన రంగవల్లులను సంక్రాంతి పర్వదినాన్ని ప్రతిబింబించేలా రూపొందించారు. ఈ పోటీల్లో విద్యార్థులు తమ మిత్రులతో కలిసి పనిచేస్తూ జట్టుగా పోటీ పడ్డారు. ఇది వారిలో సహకార స్ఫూర్తిని, కళాత్మక నైపుణ్యాన్ని పెంపొందిస్తుంది అని కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాసరావు పేర్కొన్నారు. అత్యుత్తమ రంగవల్లులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రత్యేక బహుమతులను ప్రకటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో



కళాశాల వివిశీ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ శ్రీ రాజ్ కుమార్, గ్రంథపాలకులు ద్వీ రాజేశ్వర్ కుమార్ , సీనియర్ అధ్యాపకులు శ్రీధర్, కవిత, సంధ్యారాణి జ్యోతిర్మయి, యాకూబ్ ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా రామకృష్ణ.

**శాయంపేట, జనవరి 10, (ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ శాయంపేట మండల అధ్యక్షునిగా నరహరిశెట్టి రామకృష్ణను ఎన్నుకున్నట్లు భూపాలపల్లి జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి కడమంచి రమేష్ ఓ ప్రకటనలో



పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీలో గత కొన్నేళ్లుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని, వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి యువకులకు అవకాశం ఇచ్చినట్లు వెల్లడించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ మండల అధ్యక్షునిగా ఎన్నికకు సహకరించిన మండల జిల్లా నియోజకవర్గ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### ఉదయం నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు

### ఉత్తర ద్వారం నుంచి స్వామివారి దర్శనం

### కిటకిటలాడిన వైష్ణవాలయాలు..

### ప్రత్యేక పూజలు చేసిన పూజారులు

**(ప్రభాత వార్త పరకాల )**

పరకాల డివిజన్ వ్యాప్తంగా ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే వైష్ణవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. గోవింద నామస్మరణతో దేవాలయాలు మారుమోగాయి. దీంతో ఆ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సందడి కనిపించింది. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత.. ఆధ్యాత్మిక చింతనతో ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాం తత లభిస్తుందని పరకాల పురపాలక సంఘం చైర్మన్ సోద అనిత రామకృష్ణ అన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయం లోనప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్



మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సూచించారు. ఆధ్యాత్మిక భావనలు మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని, దైవ నామస్మరణ మనం భగవంతునికి ప్రియమైన వారిగా మారడానికి సహాయపడుతుందని వివరించారు. పట్టణ ప్రజలంతా సన్మార్గంలో నడవాలని, ఆధ్యాత్మికత వల్ల క్రమశిక్షణ, మంచి జీవన విధానం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించానన్నారు. పూజానంతరం ఆలయ అర్చకులు వారికి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మార్క ఉమా రఘుపతి గౌడ్, బండి రాణి సదానందం గౌడ్, పసుల లావణ్య రమేష్, ఏకు రాజు, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయ్యాలి

**పరకాల జనవరి 10 (ప్రభాత వార్త )**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్ని అమలు చెయ్యాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎకరానికి రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాలని, రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చెయ్యాలని పేర్కొన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇవ్వాలని తెలిపారు.రైతు భరోసాచెల్లింపులు ఏడాది పాటు నిలిపివేయడంతో రైతులకు తీవ్ర నిరాశ మిగిలిందని, గత ఏడాది చెల్లింపుల బకాయిలు ఇవ్వాలని రైతులు ఆశించినా, వాటిని విభజించి రాబోయే నాలుగేళ్లలో మాత్రమే చెల్లించాలన్న నిర్ణయం న్యాయబద్ధం కాదని విమర్శించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు కూడా రైతు భరోసా అందిస్తామని చెప్పి ఆ వర్గాలను పూర్తిగా విస్మరించారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ఎంత మంది రైతులకు ఎంత మొత్తాన్ని చెల్లిస్తారో స్పష్టత లేకపోవడం విడ్డూరమన్నారు. రైతు బంధు లబ్ధిదారుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని, ఇది రైతులకు అన్యాయమని ఆరోపించారు.రుణమాఫీ పేరిట 46 లక్షల మంది రైతులకు చెల్లింపులు చేస్తామన్న హామీ ప్రకారం 22 లక్షల మందికి మాత్రమే సాయం చేశారని, అన్నిరకాల వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి చివరికి కొద్దిమంది రైతులకే ప్రయోజనం కల్పించారని విమర్శించారు. రైతు సంక్షేమం అంటే హామీలను తప్పించడమేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఆకుల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, ఆర్ పి జయంత్ లాల్, మార్త బిక్షపతి, గాజుల నిరంజన్, మార్త రాజభద్రయ్య, తిరుపతి, భాస్కరాచారి, బాబు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## భద్రత నిబంధనలపై అవగాహన సదస్సు.

***శాయంపేట, జనవరి 10, ప్రభాతవార్త:***

రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని



శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని పత్తిపాక గ్రామంలోని ప్రజలకు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించాలని యువకులు వాహనాలపై ఇస్తానుసారంగా వెళ్లకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాన్ని నడపడం ఒక వాహనంపై ముగ్గురు వ్యక్తులు వెళ్లడం చట్టరీత్య నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి రంగవల్లుల పోటీలు

***శాయంపేట,జనవరి 10, ప్రభాతవార్త:***

శాయంపేట మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ మామిడి పృద్వి ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ అద్భుతమైన రంగవల్లులను సంక్రాంతి పర్వదినాన్ని ప్రతి భింబించేలా రూపొందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వృద్ధి మాట్లాడుతూ ఇది వారిలో సహకార స్ఫూర్తిని, కళాత్మక నైపుణ్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. అత్యుత్తమ రంగవల్లులకు ప్రధమ, ధ్వితీయ, తృతీయ, ప్రత్యేక బహుమతులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు శివ కుమార్, రాజేందర్, వెంకట్, సందీప్, ప్రసూన, జ్యోత్స్న, విద్యా, సౌమ్య, జయ, మోనిక, సోనీ, సంధ్య, స్వాతి, మాధవిలు ఉన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక

***జనవరి 10 ప్రభాతవార్త.***

వేలేరు మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 01.04.2023 నుండి31.03.2024 వరకు జరిగిన సర్వే పనులను 03.01.2025 నుండి09.01.2025 వరకు వివిధ గ్రామాలలో సామాజిక బృందాలు నిర్వహించిన నాలుగవ సామాజిక ప్రజావేదిక తుది నివేదికను మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయం ఎంపీడీవో ప్రసన్న లక్ష్మీ ఆధ్వర్యంలో వివరించగా జరిగిన ఉపాధి హామీ పనుల తప్పిదాలను సవరించుకోవాలని అనుమకొండ జిల్లా డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్సూచించారు ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా శ్రీనివాస్ కుమార్, డివో నరసింహారెడ్డి, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి డిటిసి శ్రీధర్ రెడ్డి, కుమారస్వామి సామాజిక తనిఖీ బృందం, పి రాజకుమార్,పీ సురేష్, బి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.




## క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది.

***శాయంపేట, జనవరి 10, ప్రభాతవార్త:***

క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని సీఐ పి రంజిత్ రావు, ఎస్సై



పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైసింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో యూత్ నాయకులు సూర్య, అఖిల్, రింకు, భాను, శశి క్రీడాకారులు పాల్గొన్నారు

## లహరి పబ్లిక్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

***రాయపర్తి ప్రభాతవార్త జనవరి 10***



లహరి పబ్లిక్ స్కూల్లో తెలంగాణ లో జరుపుకునే సంక్రాంతి సంబరాలను స్కూల్లోని పిల్లలకు ఏ విధంగా జరుపుకుంటారు కరస్పాండెంట్ రవిచందర్ సార్ పిల్లలకి తెలంగాణ సాంప్రదాయం మీద అవగాహన ఉండే విధంగా భోగి మంటలు, ముగ్గులు, గంగిరెద్దుల వేషధారణలు, గాలిపటాలు ఎగరవేయడం,పిండి వంటలు సకినాలు పిండి వంటలు ఏ విధంగా చేస్తారో పిల్లలతో చేయించి తెలియజేశారు. అలాగే మనకు హరికథ చెప్పే హరిదాసు పిల్లలకు నేర్పించి వేషధారణతో తెలియజేశారు. రైతు పాత్రలో, సోది చెప్పే పాత్రలో అమ్మాయిలను, వారికి వేషధారణతో నేర్పించి పిల్లలకు అర్థమయ్యే విధంగా మా తెలంగాణ సంక్రాంతి పండుగ తీరుతెన్నులు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయురాలు, సబితా, శ్వేత,భాగ్యలక్ష్మి అన్నపూర్ణ అనురాధ, జ్యోతి పూజ స్వర్ణలత స్వాతి స్రవంతి జరీనా తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట ఎ సి పి ని కలిసిన టీఎన్జీఓస్

***ప్రభాతవార్త సుబేదారి:***

హనుమకొండ జిల్లా టి ఎన్ జీ ఓస్ యూనియన్ అద్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు కాజీపేట ఎ సి పి పుప్పాల తిరుపతిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగులకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్,గారు కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులు లక్ష్మీ ప్రసాద్, ఉపాధ్యక్షులు సురేష్ ,శ్రీనివాస్, రాజేష్ కన్నా, ప్రణయ్, పృథ్వి, అనిల్ రెడ్డి,ప్రసాద్,శివ,రఫీ,సుధాకర్ పాల్గొన్నారు.



## బన్ను న్యూరో హెల్త్ అండ్ రీహాబిలిటేషన్ సెంటర్ లో సంక్రాంతి సంబరాలు

***ప్రభాతవార్త సుబేదారి:***

బన్ను న్యూరో హెల్త్ అండ్ రీహాబిలిటేషన్ సెంటర్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా జిల్లా సహకారశాఖ అధికారి శ్రీమతి ఎం.



నీరజ గారు మరియు రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు శ్రీ ని.జు. శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీఓ నీరజ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, వారికి నూతన అవకాశాలు మరియు ప్రోత్సాహం అందించాల్సిన అవసరాన్ని వివరించారు. పిల్లల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ని.జు. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రత్యేక పాఠశాలలు విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పిల్లల సంతోషానికి కారణమైన ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు చాలా బాగా నిర్వహించారని అభినందించారు.ఈ సందర్భంగా బన్ను స్పెషల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కిరణ్ కుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీచింగ్ మరియు నాన్‌టీచింగ్ సిబ్బందిని కూడా ప్రశంసించారు.సంక్రాంతి వేడుకలలో భాగంగా, భోగిమంటలు వెలిగించి, పండుగ ప్రత్యేకతను పిల్లలకు తెలియజేశారు. పిల్లలతో కలిసి భోగిపల్లు పోసి, పల్లె వాతావరణంలో పండుగను జరుపుకున్నారు. అదనంగా, రంగవల్లులు వేసి పతంగులను ఎగురవేసి ఉత్సాహంగా పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ నేహాల్ గారు, స్కూల్ స్టాఫ్, విద్యార్థులు, మరియు ఇతర అతిథులు పాల్గొన్నారు.

## జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో 34వ నేషనల్ సీనియర్ సెపక్తక్రా ఛాంపియన్షిప్ 2025

### 29 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు

### ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

***ప్రభాతవార్తా సుబేదారి:***

హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో శుక్రవారం ఉదయం తెలంగాణ సెపక్తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 34వ సీనియర్ నేషనల్ ఛాంపియన్షిప్ నిర్వహణలో భాగంగా జె ఎన్ ఎస్ గ్రౌండ్లో ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో ఈ క్రీడలను నిర్వహించనున్నారు ఇందులో భాగంగా ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ పాల్గొని ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి ఈ క్రీడా పోటీలకు విచ్చేసిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ ఉత్తమ ప్రతిభను కనబరచి విజేతలుగా నిలవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు తో పాటు గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్ నాయక్ హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షులు రావు పద్మ భూపాల్ పల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కీర్తి రెడ్డి ఆల్ ఇండియా సెపక్తక్రా అసోసియేషన్ ప్రెసిడెంట్ తెలంగాణ సెపక్తక్రా అసోసియేషన్ ప్రెసిడెంట్ తోపాటు అసోసియేషన్ బాధ్యులు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు



